# నా లండన్ యాత్ర

**కేతవరపు రాజ్యశ్రీ**

ప్రచురణ - 2014

**నా లండన్ యాత్ర**

డా॥ కేతవరపు రాజ్యశ్రీ

*ప్రథమ ముద్రణ:* అక్టోబర్, 2014

కాపీలు : 500

*సర్వహక్కులు రచయిత్రివి*

వెల : రూ. 50/-

*ప్రతులకు:*

**శ్రీమతి కె. రాజ్యశ్రీ**

ప్లాట్ నెం. 301, గోకుల్ అపార్ట్‌మెంట్స్

స్ట్రీట్ నెం. 4, అశోక్ నగర్, హైదరాబాదు - 500 020.

ఫోన్ : 040-2765 0267, సెల్ : 85001 21990

డి.టి.పి. :

టి. రాజేంద్రప్రసాద్

సెల్ : 9989890588

ముద్రణ :

అక్షయ గ్రాఫిక్స్

చిక్కడపల్లి, హైదరాబాద్.

# అంకితం



**వంగూరి చిట్టెన్‌రాజు**

ఇంటి పేరు వంగూరి
వంటి పేరు చిట్టెన్‌రాజు
కాకినాడలో జననం
హ్యూస్టన్‌లో నివాసం
పదాహరణాల అచ్చ తెలుగుదనం
నూట పదహారు కామెడీ కథలు
అతడి సొంతం
సాహితీ పిపాసి
హాస్యమనిన కడుప్రీతి
వంగూరి ఫౌండేషన్ స్థాపకుడు
దశదిశలా తెలుగు
సాహితీ సభల నిర్వాహకుడు
అహంకారంమన్నది
అతడికి తెలియని పదం
అందరినీ అక్కున చేర్చుకునే ప్రియనేస్తం
తెలుగుదనాన్ని ఆశ్వాదించు
అందులోనే ఆనందమనుభవించు
ఆంధ్రుడిగా పుట్టి
అమెరికాలో తెలుగు బావుటా ఎగరేస్తున్న
చిట్టెన్ రాజుగారికి ఆత్మీయతతో
నా 'లండన్ యాత్ర'

**అంకితం**

**డా|| కేతవరపు రాజ్యశ్రీ**

"మా తెలుగు తల్లికి మల్లెపూదండ, మా కన్న తల్లికి మంగళారతులు"

"Jasmin garland for our Telugu Talli & Aarati to our mother land"

Mr. Prabhakar Kaza
(Trustee)

Dr. Venkata Padma Killy
(Trustee)

Dr. Madina Ramakrishna
(Trustee)

Mr. Jay Kumar Guntupalli
(President)

Mr. Shravan Lattupally
(Vice President)

Mr. Narendra Munnaluri
(General Secretary)

Mr. Pramod Pendyala
(Treasurer)

Mr. Uday K Boyapally
(Business Secretary)

Mr. Sathya Maddasani
(Marketing Secretary)

Mr. Rajashekar Kurba
(Sports Secretary)

Mr. Krishna Yalamanchili
(Media Secretary)

Mr. C Amarnath Reddy
(IT Secretary)

Mr. Uday Areti
(Youth Secretary)

Mr. Balram Vishnubhotla
(Joint General Secretary)

Mr. Sudheer Konduru
(Joint Sports Secretary)

To
**Mr. Andrew McAllister**
The British Deputy High Commission
Hyderabad

London
27th Aug 2014

Dear Sir,
**Re: Visit Visa to Participate 4th World Telugu Literature Conference**

Name: **Mrs. Rajyasri Ketavarapu**
Date of Birth:04/04/1953, Nationality: Indian, Passport No:H3622712
Date of Issue: 23/04/2009, Date of Expiry:22/04/2019

On behalf of UK Telugu Association, I write to confirm the letter of Invitation to Mrs. Rajyasri Ketavarapu (Writer) to visit U.K for the period 25th to 29th Sep 2014

The tentative programme as follows.

1. **4th World Telugu Literature Conference** - 27th & 28th Sep 2014 at The Royal Regency, London
2. **Telugu Cultural Night-** 27th Sep 2014 at Royal Regency, London

UK Telugu Association **(UKTA)** able to accommodate Mrs. Rajyasri Ketavarapu for the duration of his stay in the U.K. Following documents enclosed:

a. The Royal Regency- Photocopy ( Hall Hire document)
b. Tulip Hotels & Real Estate Ltd- Photocopy (Accommodation)

Should you require any additional information please contact undersigned.

Yours Sincerely,

**(Narendra Munnaluri)**
General Secretary- UKTA
0044-7872021138

UK Telugu Association, 26 Stretton Way, Borehamwood, WD6 4AW, England.
www.uktas.org.uk UK Trade Mark Registered Charity No: 1139519




The Royal Regency

To
The British High Commission
India.

London
25th Aug 2014

Dear Sirs,

On behalf of The Venue 501 Ltd t/a The Royal Regency i would like to confirm that the Venue (The Royal Regency, 501 High Street North, Manor Park, London E12 6TH) has been booked by United Kingdom Telugu Association (UKTA) for the dates 27th & 28th September 2014 to celebrate Telugu Literature conference on 27th September from 10am to 4 pm & 28th September from 10am to 5pm and UKTA annual day celebrations on 27th September from 6pm to 10pm.

I would like to confirm that the capacity of event is 1500 (Theatre style seating)

Let me know if you require further information.

Yours sincerely,

Mr.Abdul Bari

(Manager)

**TULIP HOTELS & REAL ESTATE LTD.**
E-Mail : info@tuliprealestate.co.uk, Tel : 02031953824 , W : www.tuliprealestate.co.uk
A : Suite 893,Kemp House, 152-160 City Road, London EC1V 2NX

To
The Visa Officer,
British Deputy High commission,
Hyderabad,
India.

Dear Sir/Madam,

The purpose of this letter is to affirm in writing that Tulip Hotels & Real Estate Ltd. is pleased to offer accommodation for Delegates visiting London for the duration from 25th to 30th Sep 2014 who will be attending for the World Telugu literature conference organized by United Kingdom Telugu Association on 27th & 28th Sep 2014.

As per the booking by United Kingdom Telugu Association I like to affirm that we have blocked enough rooms from 25th to 30th Sep 2014 to accommodate 30 Delegates who are all Indian citizens.

Please feel free to contact me in case I can provide further information. Thank you for your time and attention!

Kind regards,

(NIKITA)

Nikita Shah
PR Consultant
Mob: +44 (0) 7727082934/ 7741252116
Email: info@tuliprealestate.co.uk



నాలుగో ప్రపంచ తెలుగు సదస్సు సావనీర్‌ను విడుదల చేస్తున్న
మండలి బుద్ధప్రసాద్, కె.ఇ. కృష్ణమూర్తి, యార్లగడ్డ, సునీల్, అశోక్ తేజ,
తనికెళ్ల భరణి, కేతవరపు రాజ్యశ్రీ, వంగూరి తదితరులు

# సమాచార సాంకేతిక విప్లవంతో తెలుగు భాషాభివృద్ధి

## లండన్ తెలుగు సభల్లో బుద్ధప్రసాద్ ఆకాంక్ష

సమాచార సాంకేతిక విప్లవాన్ని ఉపయోగించుకొని ప్రపంచభాషగా తెలుగును తీర్చిదిద్దుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభా ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. లండన్ నగరంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, యునైటెడ్ కింగ్‌డం తెలుగు సంఘం (యుక్తా)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగో ప్రపంచ తెలుగు సాహితీ సదస్సును ఆయన ప్రారంభించారు. ఐటీ రంగంలో తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నందున తెలుగు పుస్తకాలను అంతర్జాలంలో నిక్షిప్తం చేయడానికి, తెలుగు కవుల వెబ్‌సైట్లు రూపకల్పన చేయడానికి వారు ముందుకు రావాలని కోరారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి కె.ఇ. కృష్ణమూర్తి మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాణంలో ప్రవాసుల సహకారాన్ని కోరారు. అనంతరం సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ఇంగ్లాండ్, అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, భారత్ తదితర దేశాల నుంచి సాహిత్యాభిమానులు పాల్గొన్నారు. వంగూరి ఫౌండేషన్ అధ్యక్షుడు వంగూరి చిట్టెన్‌రాజు అధ్యక్షతన జరుగుతున్న ఈ రెండు రోజుల సదస్సుకు కేంద్రీయ హిందీ సంస్థాన్ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ప్రముఖ రచయితలు సిరివెన్నెల సీతారామశాస్త్రి, తనికెళ్ల భరణి, జొన్నవిత్తుల, సుద్దాల అశోక్‌తేజ, కొలకలూరి ఇనాక్, కేతవరపు రాజ్యశ్రీ, సినీనటులు సునీల్, రాజారవీంద్ర తదితరులు ప్రసంగించారు.



లండన్‌లోని బ్రిటీష్ పార్లమెంట్ హౌస్ వద్ద బుద్ధప్రసాద్, హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు రాజ్‌లూంబా, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కిల్లి సత్యప్రసాద్ , రచయిత్రి కేతవరపు రాజ్యశ్రీ తదితరులు

## బ్రిటీష్ పార్లమెంట్‌ను సందర్శించిన మండలి బుద్ధప్రసాద్

**వాషింగ్టన్ నుంచి న్యూస్‌టుడే ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సోమవారం లండన్‌లోని బ్రిటీష్ పార్లమెంట్ హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా లండన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు, ప్రవాస భారతీయుడు రాజ్ లూంబా.. బుద్ధప్రసాద్‌ను సన్మానించారు. ప్రవాసాంధ్ర వైద్యురాలు డాక్టర్ ప్రశాంతి భర్త, పార్లమెంట్ సభ్యుడు డాన్ బైల్స్‌తో కూడా మండలి భేటీ అయ్యారు. రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, రచయితలు సిరివెన్నెల సీతారామశాస్త్రి, సుద్దాల అశోక్‌తేజ, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, వడ్డేపల్లి కృష్ణ, చిట్టెన్ రాజు, పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, యుక్త అధ్యక్షుడు గుంటుపల్లి జయకుమార్, మండలి వెంకటరాం తదితరులు బుద్ధప్రసాద్ వెంట ఉన్నారు.



VISA 015664054
VALID FOR / VALABLE POUR UNITED KINGDOM
FROM / DU 11/09/14 UNTIL / AU 11/03/15
TYPE OF VISA / TYPE DE VISA C NUMBER OF ENTRIES / NOMBRE D'ENTREES MULT DURATION OF STAY / DUREE DE SEJOUR 180 DAYS / JOURS
ISSUED IN / DELIVRE A CHENNAI / MADRAS
ON / LE 12/09/14 NUMBER OF PASSPORT / NUMERO DE PASSEPORT H3622712
SURNAME, NAME / NOM, PRENOM KETAVARAPU RAJYASRI
REMARKS / REMARQUES C - VISIT
04/04/53 INDIA
NO WORK OR RECOURSE TO PUBLIC FUNDS
IMMIGRATION OFFICER (1086) 26 SEP 2014
VCGBRKETAVARAPU<<RAJYASRI<<<<<<<<<<<<
H3622712<4IND5304046F1503117<<<<<<<<

# తీపి జ్ఞాపకం

లండన్ నగరానికి
బయలుదేరిన సందర్శకులతో
రాజహంసలా
ఆకశానికి ఎగిరింది
ఎయిర్ ఇండియా విమానం
దృశ్యాలను కనుమరుగు చేస్తూ
బహుళంతస్తుల భవనాలను
చీమలబారులల్లే గోచరింప చేస్తూ
తెల్లని మబ్బుతునకలపై తేలియాడుతూ
ప్రయాణీకులను ఆనందడోలికల్లో
విహరింపజేస్తూ
శరవేగంగా దూసుకెళ్లింది
గగనతలంలోకి
రాత్రంటే ఏమిటో తెలియని
అద్భుతమైన నగరం "లండన్"
ఠీవిగా నిలిచిన ఎత్తైన కట్టడాలూ
హొయలు పోతున్న థేమ్స్ నది అందాలు
నది మీంచి వీచే చల్లని పిల్లగాలులు
అటువారినీ, ఇటువారినీ కలుపుతూ
లండన్ బ్రిడ్జి, టవర్ బ్రిడ్జి నైపుణ్యాలు
ఎడతెగని ఎర్రని డబుల్‌డెక్కర్ బస్సులతో
కళకళలాడుతున్న రహదారులు
ధ్వనిరహిత అండర్‌గ్రౌండ్ ట్యూబులు (రైళ్లు)
నగరానికే హైలైట్‌గా బిగ్‌బెన్ గడియారం
హైడ్ పార్కు, గ్రీన్ పార్కు లాంటి పెద్ద పెద్ద
ఉద్యానవనాలలో సేదతీరే బాటసారులు
చూపరులను కట్టిపడేసే
బకింగ్ హ్యామ్ ప్యాలెస్
రోడ్డు పక్కన పచ్చని గడ్డి తివాచీ
దానికి అంచులాగా ఎర్రని పాపీ మొక్కలు
లండన్ అందాలన్నీ అరగంటలో
చుట్టి చూపించే "లండన్ ఐ"
అందమైన పార్లమెంట్ భవనం
హౌస్ ఆఫ్ లార్డ్స్, హౌస్ ఆఫ్ కామన్స్
సందర్శనం
పార్లమెంట్ సభ్యులు లుంబాగారితో
రౌండ్ టేబుల్ సమావేశం
పార్లమెంట్ హౌస్‌లో సత్కారం
నాల్గవ ప్రపంచ సాహితీ సదస్సుకు
వంగూరి వారి ఆహ్వానం
వంశీ రామరాజుగారి ప్రోత్సాహం
కిల్లి సత్యప్రసాద్, పద్మ గార్ల ఆతిథ్యం
శారద అల్వకొండ స్నేహహస్తం
ప్రారంభోత్సవ సభలో
ప్రత్యేక అతిథిగా గౌరవం
ఆధునిక కవిత్వ రీతులపై భాషణం
ఆవిష్కరించిన నా పుస్తకం
స్వీయకవితా పఠనం
పాలపర్తి అష్టావధానంలో
పృచ్ఛకురాలిగా పాల్గొనడం
దిగ్విజయంగా ముగిసిన
రెండు రోజుల సమావేశంలో
కనబరచిన సాహితీ నైపుణ్యం
సభికుల హర్షామోదం
ఆత్మీయనందనం
అత్యంత జయప్రదం
వెరసి నా లండన్ ప్రయాణం
మరువలేని మరపురాని
మధుర జ్ఞాపకం



**భారత్ భాషా భూషన్**

**డా॥ కేతవరపు రాజ్యశ్రీ,** ఎం.కామ్.

**ప్రభుత్వ ఉపకార్యదర్శి** (విశ్రాంత)

ప్రముఖ కవయిత్రి, ఆధ్యాత్మిక రచయిత్రి, శ్రీ లాన్స్ జర్నలిష్ట్, యాంకర్,

టి.వి. & రేడియో ఆర్టిష్ట్, వీణా వాదన, సోషల్ వర్కర్

ప్లాట్ నెం.301, గోకుల్ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.4, అశోక్ నగర్, హైదరాబాదు - 500 020.

ఫోన్ : 2765 0267, సెల్ : 85001 21990


**ప్రవృత్తి** : 1. రచనా వ్యాసంగం 2. ఆధ్యాత్మిక ప్రవచనాలు
3. కవితా గోష్ఠి నిర్వాహణ 4. ఛెస్ ఆడటం

**ప్రచురించిన పుస్తకాలు (14)** : ఇప్పుడు వస్తున్న (దాదాపు) అన్ని ప్రక్రియలలో కవితా పుస్తక ప్రచురణలు

1. **వచన కవితా ప్రక్రియ - 3** : 1. ఊహల వసంతం, 2. తృప్తీ నీవెక్కడ, 3. ఆకసాన్ని మింగాలని
2. **ఆధ్యాత్మిక రచనలు - 3** : 1. నీలోకి నువ్వు, 2. ఆధ్యాత్మిక వృద్ధులకేనా?, 3. రెక్కల్లో గీతామృతం
3. **నానీల ప్రక్రియ - 2** : 1. చిరు సవ్వడులు, 2. గుండె చప్పుళ్లు
4. **రెక్కల ప్రక్రియ** : వెన్నెల మెట్లు
5. **వ్యంజకాల ప్రక్రియ** : బొమ్మ-బొరుసు (తొలి మహిళా రచయిత్రిగా రికార్డు)
6. **ముక్తకాలు** : అక్షర కేతనం
7. **మినీ కవితలు** : సిసింద్రీలు
8. **హైకూలు** : కలకూజితాలు

**సంకలన ప్రచురణలు** : **ఐదు (5)** పుస్తకాలు

**ఇతర రచనలు** : కథలు, సామాజిక వ్యాసాలు, ఆధ్యాత్మిక రచనలు, పలు సాహితీ పత్రికలలో ప్రచురితాలు

**పురస్కారాలు** :

1. **'భారత్ భాషా భూషణ్'** (అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్, భోపాల్)
2. **'వేదాంత వక్త'** (యోగ వేదాంత విజ్ఞాన్ సంస్థ, హైదరాబాద్‌వారిచే)
3. **'టంగుటూరి ప్రకాశం పంతులు'** అవార్డు
4. **'వంగూరి ఫండేషన్ ఇంటర్‌నేషనల్'**
5. **'ప్రజ్ఞాశ్రీ'** (శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య వారిచే)
6. **'స్త్రీ శక్తి'** (కళానిలయం వారిచే పురస్కారం)
7. **'మదర్ థెరిస్సా అవార్డు'** (షీ పౌండేషన్, హైదరాబాద్‌వారిచే)
8. **'సాహిత్యశ్రీ'** (అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్, భోపాల్)
9. **'కళాపురస్కారం'** (జి.వి.ఆర్. ఆరాధన సంస్థవారిచే)
10. **'ప్రతిభా పురస్కారం'** (తంగిరాల మెమోరియల్ ట్రస్ట్)
11. **'ఉగాది పురస్కారం'** వైష్ణవి ఆర్ట్స్
12. **'ఆంధ్ర సారస్వత సమితి'** మచిలీపట్నం.

**ప్రపంచ తెలుగు మహాసభల్లో పొందిన సత్కారాలు :**

1. **'ఆంధ్రప్రదేశ్ ప్రపంచ తెలుగు మహాసభలో సత్కారం'** తిరుపతిలో
2. **'తానా మహాసభలో సత్కారం'** అమెరికా 'డల్లాస్' నగరంలో
3. **'ప్రపంచ తెలుగు మహాసభలో సత్కారం', 'వంగూరి ఫండేషన్ ఇంటర్‌నేషనల్'** యుకె (లండన్)

**ప్రస్తుతం** :

**అధ్యక్షులు** : లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం

**గౌరవ అధ్యక్షులు** : చేతన సచివాలయ సారస్వత వేదిక

**సలహాదారు** : ఆదర్శవాణి మాసపత్రిక, బాలబాట మాసపత్రిక

**ఇ.సి. మెంబర్** : అశోక్ నగర్ వెల్‌ఫేర్ అండ్ కల్చరల్ సొసైటీ

**న్యాయ నిర్ణేత** : వివిధ సంస్థలు నిర్వహించన కవితల పోటీలకు

**జీవిత కాల సభ్యులు** : 1. శ్రీ త్యాగరాయ గాన సభ
2. అఖిల భారతీయ భాషా సాహిత్య సాహిత్య సమ్మేళన్ (భోపాల్)

**వ్యవస్థాపక అధ్యక్షులు** : ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగినుల సంక్షేమ సంఘం

**ఇతరములు** : పర్యావరణ పరిరక్షణ మీద సదస్సుల నిర్వహణ
డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారిచే సచివాలయంలో నూలు సంచుల పంపిణీ
దూరదర్శన్‌లో కవిసమ్మేళనంలో కవితా పఠనం.
భక్తి టీవిలో భక్తి కవితా సమ్మేళనం
ఆలయవాణి వెబ్ రేడియోలో ఆధ్యాత్మి కవి సమ్మేళన నిర్వహణ
**తెలుగు వాణి లండన్** రేడియోలో ఉగాది కవితా పఠనం, ఆధ్యాత్మిక ప్రవచనం.

# నా లండన్ యాత్ర

"మరి కొద్ది నిముషాల్లో ఫ్లైట్ లండన్ హీత్రూ విమానాశ్రయంలో దిగబోతోంది. అందరూ సీట్ బెల్ట్‌లు బిగించుకుని సిద్ధంగా వుండండి" అంటూ ఎయిర్ ఇండియా విమానంలో ఎనౌన్స్‌మెంట్ వినగానే, అప్పటి దాకా నిద్రావస్థలో వున్న ప్రయాణీకుల్లో ఒక్కసారిగా చైతన్యం వచ్చింది. 200 సంవత్సరాలు మనల్ని పరిపాలించిన బ్రిటిష్ వారి రాజధాని లండన్ మహానగరంలో, కాలిడుతున్నానని, ఒక తెలియని ఉద్వేగానికి లోనయ్యాను.

సెప్టెంబరు 27, 28, 2014లో వంగూరి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్ వారు సంయుక్తంగా లండన్‌లో నిర్వహిస్తున్న నాల్గవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు నన్ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. నాతోపాటు ప్రముఖ సాహితీవేత్తలకు కూడా ఆహ్వానాలు పంపుతూ లండన్ 'వీసా'కు కావలసిన, వీసా ఆఫీస్‌కి సిఫారసు ఉత్తరం, నివాస, భోజన సదుపాయాలకు సంబంధించిన పత్రాలు జత చేశారు.

ఈ పత్రాలన్నీ మాకు చేరేసరికి సెప్టెంబరు 9వ తేదీ అయింది. నేను, వంశీ రామరాజుగారు, తెన్నేటి సుధ, కస్తూరి యుకె కాన్సలేట్‌లో (ఫింగర్ ప్రింట్స్) వేలిముద్రలు వేసి మా పాస్‌పోర్టు కాపీలు అందించాము. మేము మాతో బాటు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసికెళ్లినా, ఇవి పనికి రావు మళ్లీ తీసుకోవాలి అన్నారు. నేను, కస్తూరి, మళ్లీ ఇప్పుడెక్కడికెళ్లాలిరా "భగవాన్" అనుకుంటూండగా, పక్క కౌంటర్‌లో తీస్తారు, మీరు బయటికి వెళ్లక్కరలేదని చెప్పారు. బ్రతుకు జీవుడా అనుకుంటూ ప్రక్కనే వున్న ఫోటోగ్రాఫర్ దగ్గరికెళ్లి ఫోటోలు తీసుకున్నాము. 4 కాపీలు 200 రూపాయలన్నాడు. ఇద్దరం ఒకళ్ల మొహాలు ఒకళ్లు చూసుకుని "ఔరా?" ఈ బ్రిటిష్ వాడు మనల్ని ఇప్పుడు కూడా దోచేస్తున్నాడనుకున్నాము. మొత్తానికి ఫోటోలు తీసుకుని సంబంధిత కౌంటర్ దగ్గరికెళ్లాము. అప్పటికే రామరాజు, సుధాగార్లు సంబంధిత పత్రాలు దాఖలు చేసి బయటికి వచ్చారు. నా దగ్గరకొచ్చి, మనకి టైమ్ ఎక్కువ లేదు కాబట్టి మీరు ఫాస్ట్ ట్రాక్‌కి, దాఖలు చేసుకోండి అని సలహా ఇచ్చారు. అంతకు ముందే వంశీగారు, మీ 'వీసా' దరఖాస్తుతోబాటు, మీరు

పాల్గొన్న ఇతర కార్యక్రమాల వివరాలు, సన్మాన పత్రాలు, అమెరికా, తానా సభలకు హాజరయిన, సన్మాన విశేషాలు వున్న పత్రాలు, న్యూస్ క్లిప్పింగ్స్ మొదలైనవి పొందుపరచమని చక్కటి సలహా ఇచ్చారు. ఆయన చెప్పిన విధంగానే దరఖాస్తు పత్రాలు దాఖలు చేశాను.

పని అయి వెనక్కి తిరిగేసరికి, అక్కడ సుద్దాల అశోక్ తేజగారు, సిరివెన్నెల సీతారామశాస్త్రిగారు, అనంత పద్మనాభరావుగారు, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్‌గారు ఇలా ప్రముఖులందరూ కనబడ్డారు. మీరు లండన్‌కేనా? మీరు లండన్‌కేనా? అంటూ ఒకరినొకరు పరామర్శించుకుని బయటపడ్డాము.

వడ్డేపల్లి కృష్ణ, అనంత పద్మనాభరావుగారు ఇంకా కొంతమంది టిక్కెట్టు రేట్లు పెరిగిపోతాయని, 4 రోజుల సమావేశానికే కదా! వీసా వస్తుందన్న నమ్మకంతో టిక్కెట్లు కొనేశారు. నాకు కూడా సలహా ఇచ్చారు. ఈ విషయాన్నే వంశీరామరాజుగారికి చెప్పాను. అందరూ టిక్కెట్లు కొనుక్కుంటున్నారట నన్ను కూడా తీసుకోమంటున్నారు. మీ సలహా ఏమిటి? అని. దానికి వారు 'వీసా' లేకుండా రాకుండా టిక్కెట్టు తీసుకోకూడదు. వచ్చిన తరువాతే తీసుకో. తొందరపడవద్దని చెప్పారు. నేను ఫాస్ట్ ట్రాక్‌లో దాఖలు చేశాను కాబట్టి, నాకు 15 సెప్టెంబర్ కల్లా యుకె వీసా వచ్చింది. వీసా ఆఫీసు నుంచి ఫోన్ రాగానే, చాలా సంతోషమేసి, మా వారికి ఫోన్ చేశాను. ఇద్దరం కలిసి బంజారాహిల్స్‌లోని యుకె కాన్సలేట్‌కి వెళ్లి పాస్‌పోర్టు తెచ్చుకున్నాము. ఇంతకు ముందు నాలుగైదు సార్లు అమెరికా వెళ్లాను. ఒకసారి డల్లాస్‌లో జరిగినా 'తానా' సభలకి వెళ్లాను. లండన్‌కి ఎప్పుడూ వెళ్లలేదు. అందుకనే 'వీసా' రాగానే చాలా ఆనందంగా అనిపించి వెంటనే వంశీగారికి ఫోన్ చేశాను. అప్పుడు ఆయన మా ఎవ్వరి కోసం ఆగద్దు, వెంటనే టిక్కెట్టు తీసుకో అన్నారు. "మీరు మేమూ అందరం కలిసి వెళ్తే, సరదాగా వుంటుంది కానీ, ఇలా ఒక్కదాన్నే టిక్కెట్టు, తీసుకుని ఒంటరిగా వెళ్లడం నాకు ఇష్టంలేదని చెప్పాను. దానికి ఆయన, అవకాశం వచ్చినప్పుడు దాన్ని సద్వినియోగపరచుకోవాలి, వాళ్ల కోసం వీళ్ల కోసం ఆగుతూ పోతూ నువ్వేమీ సాధించలేవు. నీ సంగతి నువ్వు చూసుకుని ముందుకెళ్లాలి. అందులో ఇలా విదేశాల్లో అవకాశం వచ్చినప్పుడు వెనక్కి తిరిగి చూడకూడదు. అని ఉత్సాహపరిచారు.

తరువాత “యుక్తా ఆర్గనైజర్” కిల్లి సత్యప్రసాద్, హైదరాబాదుకి వచ్చారు. వారితో మాట్లాడి నీ ప్రయాణ వివరాలు వారికి చెప్పమని కిల్లీగారి ఫోన్ నంబరు ఇచ్చారు. కిల్లీగారికి ఫోన్ చేసి మాట్లాడాను. “మీకేమీ ప్రాబ్లమ్ వుండదమ్మా వచ్చేయండి – లండన్ విమానాశ్రయంలో మిమ్మల్ని కలిసి, మీ నివాస ఏర్పాట్లు చూసి, తిరిగి మిమ్మల్ని హైదరాబాద్ విమాన మెక్కించేదాకా మాదే బాధ్యత అన్నారు. కొంత ధైర్యం వచ్చింది. ఈ విషయాన్నే, అమెరికాలో వున్న వంగూరి చిట్టెన్‌రాజుగారికి మెయిల్ చేశాను. వారు “చాలా సంతోషం – మీరు టిక్కెట్లు బుక్ చేసుకోండి – మీకేవిధమైన ఇబ్బంది వుండదు” అని వారు వెంటనే దానికి సమాధానం పంపారు.

మళ్లీ నేను వారిని అడిగాను. నాకు నా కవితా పఠనానికీ, నేను రాసిన పుస్తక ఆవిష్కరణ, అలాగే ఆధునిక సాహిత్యరీతుల గురించి మాట్లాడడానికి, సమయం కేటాయించాలి. లేకపోతే, అంత దూరం వచ్చి ఉపయోగం ఉండదని అన్నాను. దానికి సమాధానంగా వెంటనే వారు, మీరు అడిగిన వాటన్నటికీ, ఈ సాహితీ సదస్సులో అవకాశం తప్పకుండా యిస్తాము అంటూ ఒక సలహా కూడా ఇచ్చారు. వేదిక మీద మీరు మీ కవితా పఠనం చేస్తున్నప్పుడు మీ గురించి శ్రోతలకు పరిచయం చేసుకోండి. అలాగే మీ పరిచయం, బిరుదులు, సత్కారాలు, మీ వృత్తి, ప్రవృత్తి మొదలైన వివరాలతో కూడిన పత్రాలను 100–200 కాపీలు తీసుకువచ్చి, అక్కడ సభలోని వారికి పంచిపెట్టండి. మీ గురించి హైదరాబాదులో తెలియవచ్చు. కానీ ఇది అంతర్జాతీయ సదస్సు కాబట్టి, మీరు వేదిక మీదకి వచ్చేసరికి శ్రోతలకు మీ గురించి అవగాహన అవసరం ఉంటుంది. అప్పుడు మీరు చదివే దాని మీద శ్రద్ధ పెట్టి వినగలుగుతారు. “అంటూ... ఇది నా సూచన మాత్రమే – మీకు మంచిగా అనిపిస్తే చేయండి” అని చక్కని సలహానిచ్చారు.

నేను వెంటనే “చాలా మంచి సూచన చేశారు. ధన్యవాదాలు మీ సూచన అమలు పరుస్తానని సమాధాన మెయిల్ పెట్టాను. అలా చిట్టెన్‌రాజుగారు, కిల్లీగారు, రామరాజు గార్ల భరోసాతో ప్రోత్సాహంతో లండన్‌కి 26న బయలుదేరేట్టు, తిరుగు ప్రయాణం 30 సెప్టెంబర్ రాత్రి 9.30 గం॥లకు ఎయిర్ ఇండియా విమానంలో టిక్కెట్లు ధృవీకరించుకున్నాను. నా ప్రయాణ వివరాలను వెంటనే వీరి ముగ్గురికీ పంపుతూ మరొక్కసారి “నాకు సరియైన సదుపాయాలు కల్పించండి ఎందుకంటే ఇండియా నుంచి వస్తున్న ఏకైక మహిళా సాహితీవేత్తను నేనే కాబట్టి” అంటూ రాశాను.

కొంతమంది నా ప్రయాణ విషయాలు తెలిసినవారు, ఎయిర్ ఇండియాలో ఎందుకు వెళుతున్నారు? సదుపాయాలు బాగుండవు, "బ్రిటిష్ ఎయిర్‌వేస్", కానీ "జెట్ ఎయిర్‌వేస్"లో కానీ వెళ్లచ్చు కదా? అంటూ ఎయిర్ ఇండియా గురించి హేళనగా మాట్లాడారు. ఎయిర్ ఇండియా అంటే చిన్నచూపు చాలా మందికి. కానీ సదుపాయాలు సరిగ్గా వున్నా లేకపోయినా, మన సర్వీసుని మనమే ఆదరించకపోతే ఎలా? ఒక పూట ప్రయాణమే కదా, సర్దుకుపోదామని నా అభిప్రాయం. మొదటి నుంచీ కూడా ఎవరైనా భారతీయుల గురించి కానీ, దేశాన్ని గురించి కానీ, దేశ నాయకుల గురించి కానీ, ఇక్కడ పద్ధతుల గురించీ, వగైరా వాటి గురించి హీనంగా మాట్లాడటం సహించలేను నేను. మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరుల నుంచీ గౌరవం దక్కుతుందనేది నా నమ్మకం. అదే విషయాన్ని నాకు సలహా ఇచ్చిన వారికి చెప్పాను.

ఎయిర్ ఇండియా విమాన సర్వీసు బాగుండదన్న వుద్దేశం చాలా మందిలో వుందనడానికి నిదర్శనంగా, లండన్‌కి బయలుదేరిన విమానంలో సగం మంది కూడా ప్రయాణీకులు లేరు. ఎక్కినవారందరూ ఒక్కొక్కళ్లు 3 సీట్లలో కాళ్లు జాపుకుని హాయిగా పడుకుని ప్రయాణం చేశాము.

25 సెప్టెంబరున టిక్కెట్లు కొనుక్కున్న వారికి, 24వ తారీఖు వరకు 'వీసా' రాకపోయేసరికి వారి లండన్ పర్యటన మానుకుని టిక్కెట్లు వెనక్కి తీసుకున్నారు. 26కి టిక్కెట్టు తీసుకున్న నాతోబాటు ఎవరొస్తున్నారో తెలీదు, నేనొక్క దాన్నే వెళ్తే విమానాశ్రయంలో నన్ను తీసుకెళ్లడానికి ఎవరైనా వస్తారో రారో వాళ్లని గుర్తు పట్టడం ఎలా? లండన్‌లో ఎవరూ తెలీదు. అమెరికాలో అయితే చాలా మంది ఉన్నారు. ఇత్యాది ఆలోచనలతో నాకు కొంత టెన్షన్ వచ్చింది. ఇంతలో "హ్యాపీ గో ట్రావెల్స్" మేనేజర్, మధు (నాకు లండన్ టిక్కెట్లు బుక్ చేసిన మధు) ఫోన్ చేసి ఇంటికి టిక్కెట్లు పంపుతున్నానని చెప్పాడు. ఈ విమానంలో నాతో బాటు ఈ లండన్ సాహితీ సదస్సుకు వచ్చేవారెవరన్నా వున్నారా? అని మధుగారిని అడిగాను. మీతోపాటు అదే ఫ్లైట్‌కి పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌గారు విజయవాడ నుంచి వస్తున్నారని చెప్పి అతని ఫోన్ నంబరు ఇచ్చి, అక్కడ ఏర్పాట్లు బాగా చేస్తున్నారు, మీరేమీ వర్రీ అవకండి మేడమ్ అంటూ నాకు భరోసా ఇచ్చారు. పాలపర్తి గారికి ఫోన్ చేసి మాట్లాడాను. ఆయన కూడా చాలా సంతోషించి మీరొస్తున్నారని నాకు అనంత పద్మనాభరావుగారు చెప్పారు. సరేలెండి ఒకళ్లొకళ్లు తోడున్నాంగా, విమానాశ్రయంలో కలుద్దాము అన్నాను.

ఇలా నేను మాట్లాడుతుంటే మా అబ్బాయి ఫణీంద్ర అక్కడ ఫోన్ లేక ఇబ్బంది పడతానేమోనని మ్యాట్రిక్స్ వారిని సంప్రదించి నా సెల్‌లో లండన్‌లో మాట్లాడుకొనడానికి లండన్ చిప్ వేయించాడు. అక్కడ దిగగానే దాన్ని వాడుకునే విధంగా ఏర్పాటు చేశాడు. ఇక్కడ వాళ్లెవరూ రాకుండా, మహిళా రచయితల్లో నేనొక్కదాన్నే వెళ్తున్నానన్న నిరుత్సాహం, ఈ ఏర్పాట్లతో వుత్సాహం పుంజుకుంది.

ఇంతలో మా చిన్నక్క డా॥ యం. సులోచన (ఉస్మానియా యూనివర్సిటీలో డీన్‌గా చేసి పదవీ విరమణ చేసింది) అక్కడ మా వారి, పిన్ని కూతురు వుంది. శారద పేరు. నీకేమన్నా సహాయం కావాలన్నా, లండన్ చూపించాలన్నా సహాయకారిగా వుంటుంది. అని తన ఫోన్ నంబరు ఇచ్చి ఇ-మెయిట్ అడ్రస్ ఇచ్చింది. వెంటనే శారద నాకు లండన్ నుంచి మెయిల్ చేసింది. మీకు ఏ సహాయం కావాలన్నా నేను చేస్తాను. లండన్ ట్రిప్ ఎంజాయ్ చేయండి అని.

లండన్‌కి, ఉత్సాహంగా ఉల్లాసంగా బయలుదేరాను. నిజానికి దసరా నవరాత్రులలో మేము (అక్క చెల్లెళ్లం) ఒక్కొక్కరోజు, ఒకళ్లింట్లో "లలితాదేవి"కి లక్ష కుంకుమార్చన చేసి, వచ్చిన ముత్తైదువలకి భోజనం చీర, జాకెట్టు పసుపు కుంకుమ పండు తాంబూలం ఇచ్చి సత్కరించడం అలవాటు. అయితే ఈసారి దసరా నవరాత్రులకి, లలితామాత నన్ను లండన్‌కి పంపిస్తోంది" అనుకున్నాను. ఇదంతా ఆ దేవి కృప అని నా గాఢ విశ్వాసం. అక్కడ నాకు జరిగిన సత్కారం శ్రీమాత లలితాదేవి అనుగ్రహమే!

ఒక సైనికుడు ఎలాగైతే, అస్త్రశస్త్రాలు ధరిస్తాడో, నేను కూడా వంగూరి చిట్టెన్‌రాజుగారి ఆహ్వానం, వంశీ రామరాజుగారి ప్రోత్సాహం, కిల్లి సత్యప్రసాద్‌గారి ఆతిధ్యం, శారద అల్వకొనిడు అభయహస్తం. శ్యామలానంద ప్రసాద్‌గారి సావాసం, సెల్‌ఫోన్‌లో లండన్ మాట్లాడుకునే సౌకర్యం కల్పించిన మా అబ్బాయి ఫణీంద్ర - ఇన్ని శస్త్రాలు ధరించి లండన్ ప్రయాణానికి సిద్ధమయ్యాను.

సెప్టెంబరు 26 పొద్దున్న 7-00 గం॥లకు హైదరాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు విమానాశ్రయానికి ఫణీంద్ర తీసుకువచ్చాడు. సామాను చెక్ ఇన్ అయిన తరువాత గేట్ నెం. 26 నంబరు దగ్గర విమానం ఎక్కాలని చెప్పారు. ఫణీంద్రకి బైబై చెప్పి 26 గేట్ దగ్గరికి వెళ్ళాను. అక్కడ శ్యామలానంద ప్రసాద్‌గారు ఇడ్లీ కౌంటర్ దగ్గర

టిఫిన్ చేస్తూ కనిపించారు. నేను ఇంటి దగ్గరే టిఫిన్ చేసి బయలుదేరాను కాబట్టి, నాకు అవసరం లేకపోయింది. టిఫిన్ ముగించి ఆయనే నా దగ్గరకు వచ్చారు. నేను ఆయన్ని చూడటం, నన్ను ఆయన చూడటం అదే ప్రథమం. అయినా ఆ కాసేపట్లో చాలా విషయాలు, కబుర్లు చెప్పుకున్నాం.

అక్కడ చాలామంది, ఊళ్ల నుంచి (నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, చిత్తూరు) వచ్చి లండన్ ప్రయాణానికి మొట్టమొదటిసారి వెళ్తూ, కొంచెం బిక్కుబిక్కుమంటూ కనిపించారు. అందులో ఒకాయన, వాళ్లమ్మాయి లండన్‌లో వుంది, అమ్మాయి పురిటి కోసం తన భార్య అక్కడికి వచ్చిందని, తనను కూడా రమ్మన్నారనీ, అందుకే వెళ్తున్నానున్నాననీ తనకి విమానం ఎక్కడం, ఢిల్లీలో దిగి మళ్లీ లండన్ విమానం ఎక్కడం తెలీదనీ, ఇంగ్లీషు అస్సలు రాదనీ, తనకు సాయం చేయమనీ అడిగాడు. ఇంకొక భార్య భర్త, కరీంనగర్‌లోని దగ్గర ఊరి నుంచి, వాళ్లబ్బాయి దగ్గర కెళ్తున్నామనీ, లండన్ రావడం తమకు ఇదే మొదటిసారనీ, ఇంగ్లీషు రాదు కాబట్టి తమకు విమానాలు మారడం, సామాను తీసుకోవడం లాంటి విషయాల్లో సాయం చేయమని అడిగారు. ఇలా ఒకరిద్దరు వరంగల్, చిత్తూరు నుంచి వచ్చిన వాళ్లది కూడా ఇదే పరిస్థితి. వాళ్లని చూసిన తరువాత, నేను కూడా మొదటిసారే లండన్ వెళ్తున్నానన్న విషయం మర్చిపోయాను. తప్పకుండా మాతోనే తీసుకెళ్తాము. మీరేమీ భయపడకండి అంటూ వారికి చెప్పి, విమానంలోకి అందరం కలిసి ఎక్కాము. అందరి సీట్లు తలా ఒక చోట విసిరేసినట్టు వచ్చాయి. క్యాబిన్ బ్యాగ్ పైన పెట్టి సీటులో కూర్చున్నాను. నాకు ప్రిఫెరెన్షియల్ సీటు '6సి' ఇచ్చారు. చాలా అనుకూలమైన సీటు అది. మొట్టమొదట రెండు మూడుసార్లు విండో సీటు కావాలని, మోజుపడి అడిగి మరీ ఆ సీటు వేయించుకునేదాన్ని. విమానం మబ్బులపైకి ప్రయాణం చేస్తుంటే, విండో సీటులోంచి ఆ దృశ్యాన్ని చూస్తూ మబ్బుల్లో తేలిపోతున్నట్టు ఆనందానుభూతి పొందేదాన్ని. తరచుగా విమాన ప్రయాణాలు చేస్తున్నాను కాబట్టి ఇప్పుడు ఆ మోజు లేదు. చివరి సీటు తీసుకుంటే టాయ్‌లెట్‌కి వెళ్లాలన్నా, కొంచెం సేపు లేచి నుంచుని కాళ్లు జాడించడానికి అటూ ఇటూ తిరగాలన్నా హాయిగా వుంటుందని అనుభవం ద్వారా తెలుసుకున్నాను.

విమానం సాంకేతిక కారణాల వల్ల కొద్దిసేపు ఆలస్యంగా బయలుదేరుతుందని అనౌన్స్‌మెంట్ చేశారు. సరే ఈ లోపల మన వాళ్లందరూ ఎక్కడ కూర్చున్నారో చూద్దామని

సీట్లు చూస్తూ వెనక్కి వెళ్లాను. ఫ్లైట్ చాలా మటుకు ఖాళీ వుంది. ఒకళ్లిదరు మేము అక్కడ కూర్చుంటాం, ఎవరూ లేరు కదా అని ఎయిర్ హోస్టెస్‌ని అడుగుతున్నారు. ఆవిడ సరేనంది. నిజామాబాద్ నుంచి వచ్చిన సిద్ధయ్యగారు నన్ను చూడగానే సంతోషంగా అమ్మా నీ సీటెక్కడ అంటూ సంబరంగా అడిగారు.

అది గమనించిన నేను, సిద్ధయ్యగారితో అన్నాను నా సీటు దగ్గరికొస్తారా అక్కడ ఖాళీ వుంటే కూర్చుందురు అని అడిగాను. ఆయన ఎగిరి గంతేసి "మా అమ్మ కదా! తీసుకెళ్లు ఇక్కడ కూర్చున్నానన్న మాటే గానీ, మీరందరూ ముందరే దిగేస్తారేమోనని, భయంగా వుందంటూ, బ్యాగ్ తీసుకుని నా వెంట వచ్చాడు. నా పక్కనే మధ్య కార్నర్ సీటులో కూర్చోమని చెప్పి ఎయిర్ హోస్టెస్‌కి చెప్పాను. ఆవిడ సరేనంది.

తరువాత శ్యామలానంద ప్రసాద్‌గారెక్కడున్నారో చూసి ఆయన్ని కూడా ఇక్కడికి రమ్మనండి అని సిద్ధయ్యగారికి చెప్పాను. ఆయన అలాగేనమ్మా అనుకుంటూ ఆయన్ని వెతికి మేడమ్ ముందరకు రమ్మంటున్నారని చెప్పాను. అలాగే మాతో వచ్చిన భార్యభర్తలకి కూడా చెప్పారు. శ్యామలాప్రసాద్‌గారు కూడా వారి బ్యాగ్ తీసుకుని ముందరకి వచ్చారు. నా వరసలో విండో సీటు అతను వేరే చోటికెళ్లాడు. ఆ సీటులో ప్రసాద్‌గారు కూర్చున్నారు. అలా అందరం ఒక చోట చేరుకున్నాము. ఇంతలో విమానం బయలుదేరింది.

అయితే విమానం చాలా భాగం ఖాళీగా వుంది. అందరూ మూడు సీట్లలో హాయిగా పడుకుంటున్నారు. పాపం ఎయిర్ ఇండియా ఎంత నష్టాల్లో నడుస్తోందో కళ్లకి కట్టినట్టు స్పష్టంగా తెలిసింది.

పోనీ ఫుల్ ఆక్యుపెన్సీ లేనప్పుడు, వేరే ఎయిర్‌లైన్స్‌తో "టై అప్" చేసుకోవచ్చు కదా! అసలు ఈ విషయాలన్నీ ప్రభుత్వంలో ఉన్న మంత్రివర్యులకి కానీ, అధికారులకి కానీ పట్టవా? ప్రభుత్వం జీతాలిస్తోంది కాబట్టి పని చేస్తున్నామనే తప్ప నష్టాల్లో నడుస్తున్న ఎయిర్ ఇండియా గురించి ఎవరికీ పట్టదా? వేరే ఎయిర్‌లైన్స్‌లో పని చేసే సిబ్బంది చాలా మర్యాద పూర్వకంగా ప్రయాణీకులని ఆహ్వానించడం, సీటు చూపించడం, ఏదన్నా కావాలంటే వినమ్రంగా అడిగి తెలుసుకోవడం చేస్తారు. కానీ ఎయిర్ ఇండియా సిబ్బంది అలా కాదు. ఎలా చేసినా వాళ్ల జీతాలు వాళ్లకి వస్తాయి అన్న ధీమా! అందులో ఎయిర్ ఇండియాలో ఎక్కేవాళ్లు చాలా మటుకు చీరలు, పంచలు, చూడీదార్లు, పాంట్లు వేసుకునే

వారే! మనవాళ్లే కదా అన్న చులకన భావన. విమానంలో వారిచే భోజనం కూడా చాలా నాసిరకం. ఒక బాక్స్‌ని మూడు భాగాలు చేసి, మధ్యలో ఓ గుప్పెడంత అన్నం, అటు చివర పన్నీరు కూర, ఇటు పక్క ఆలూ బటాని కూర్మా, దాన్లో ఉప్పు, రుచీ పచీ లేదు. అన్నం పిసరంత, కూరలు రెండు, పక్కనే ఒక చిన్న బాక్స్‌లో క్యారెట్ కరముక్కలు పెట్టారు. చాలా పెద్ద సైజులో కొన్ని మరీబుడ్డి సైజులో కొన్ని వయోజనులకి కొరుకుడుపడవు. పైగా క్యారెట్ ముక్కలు కిరోసిన్ వాసన, ఎవరిచేత తరిగించారో, అసలు వాటిని కడిగారో లేదో తెలియదు. అదీ లేదు. సాఫ్ట్‌డ్రింక్స్ అంటే బత్తాయి రసం ఒకటే ఇస్తారు. ఇంకేమీ లేవన్నారు. వీళ్లేదో మనకి ఉచితంగా ఇస్తున్నట్టు! మన భోజనం. వేరే ఎయిర్‌లైన్స్ వాళ్లకయితే మన భోజన రీతులు తెలియవు. వాళ్లని మనం ఎందుకు అనుకరించాలి? మన పద్ధతి ప్రకారం, చక్కని శాకాహారం, మాంసాహారం పెడితే, బాగుంటుంది. కనీసం భోజనం బాగుంటేనన్నా, కొంతమంది ఎయిర్ ఇండియాలో ప్రయాణం చేస్తారేమో! సంబంధిత మంత్రిగానీ, అధికారులుగానీ, వీటి గురించి ఆలోచన చేస్తే బాగుంటుంది.

మూడొంతులు ఖాళీగా వున్న విమానాన్ని చూసేసరికి నాకు చాలా ఆవేదన కలిగింది. మోడీ ప్రభుత్వం వచ్చింది కదా! ఇక ఎయిర్ ఇండియా లాభాల్లో నడుస్తుందేమోననుకున్నా, కానీ ఏ ప్రభుత్వమొచ్చినా అధికారులు చైతన్యవంతంగా, బాధ్యతయుతంగా పని చేస్తే తప్ప ఈ దేశం బాగుపడదు.

ప్రస్తుతంలోకి వస్తే, లండన్ టైమ్ ప్రకారం సాయంత్రం 7-00కి లండన్ హీత్రూ విమానాశ్రయంలో దిగాము. దిగగానే “కిల్లీ”గా ప్రఖ్యాతి గాంచిన సత్యప్రసాద్‌గారికి ఫోన్ చేశాను. మమ్మల్ని రిసీవ్ చేసుకోడానికి ఎవరినైనా పంపించారేమోనని, వారు అమ్మా బయటికి రాగానే కోల్టు అని కాఫీ షాప్ వుంటుంది. అక్కడ అక్కిరాజు సుందరరామకృష్ణగారు కూడా వున్నారు. మీరు ముగ్గురూ అక్కడే వుండండి. క్యాబ్ డ్రైవర్ మిమ్మల్ని కలుస్తాడు అని చెప్పారు. నేను, పాలపర్తిగారు కలిసి కాఫీ షాప్ దగ్గరకొచ్చేసరికి, అక్కిరాజు గారికి ప్రాణం లేచొచ్చింది. ఆయన అప్పటికి 3 గంటల నుంచి అక్కడ వేచి ఉన్నారట. మీరు కూడా వచ్చిన తరువాత ముగ్గురికీ క్యాబ్ పంపుతాము అని చెప్పారు. మీ కోసం చూస్తూ కూర్చున్నాను. పెద్దవాడిని, 67 ఏళ్లు నాకు. కనీసం కాఫీ చుక్క అన్నా తాగకుండా ఇలా ఈ విమానాశ్రయంలో కూచున్నాను. మన కోసం

ఎవరూ రాలేదు. వాళ్లనడిగీ, వీళ్లనడిగీ ఫోన్ తీసుకుని అరడజనుసార్లు ఫోన్ చేశాను. మన విలువింతేనా? అంటూ చాలా బాధపడ్డారు. తరువాత నా ఫోన్‌లోంచి కిల్లీగారితో మాట్లాడితే డ్రైవరు వస్తాడు, ట్రాఫిక్‌లో వుండి వుంటాడు. మీరేమీ కంగారు పడవద్దని చెప్పారు. కొంతసేపటికి ఒక క్యాబ్ డ్రైవర్ మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చాడు. అతను శ్రీలంక తమీళియన్. తెలుగు వచ్చు. మమ్మల్ని అతడు ఒక తెలుగువారి హోటల్‌కి ముందు తీసుకెళ్లాడు. అక్కడ యుక్త సభ్యులొకరిద్దరు, మాకు భోజనం పెట్టించి, మమ్మల్ని ఎక్కడ దింపాలో డ్రైవర్‌కి చెప్పారు. అక్కడ నుంచి డ్రైవర్ లండన్ సెంట్రల్లోని ఒక హోటల్‌కి తీసుకొచ్చాడు. వాడు ఫోన్‌లో ఈ విషయం "యుక్త" వారికి తెలియజేశాడు. మా కారు దగ్గరికి ఒకాయన వచ్చి (అప్పటికి పేర్లు తెలియవు) అక్కిరాజు గారిని, పాలపర్తి వారినీ లోపలికి తీసుకెళ్తూ, నాతో "అమ్మా మీరిక్కడే వుండండి – కిల్లీ పద్మగారు వచ్చి మిమ్మల్ని తీసుకెళ్తారు అని చెప్పి వారిద్దరినీ తీసుకెళ్లారు.

పావుగంటయింది. ఎవరూ రాలేదు. అప్పటికి రాత్రి 11-30 అయింది. నిద్రకాగలేక కళ్లు మండుతున్నాయి. డ్రైవరుతో ఫోన్ చేసి కనుక్కోమని చెప్పాను. ఇంతలో శ్యామలానందప్రసాద్‌గారు, చిట్టెన్‌రాజుగారు నా దగ్గరకొచ్చి పలకరించి "అమ్మా మీరు ఇక్కడ ఒక్కరూ హోటల్ రూమ్‌లో ఎందుకని" కిల్లీ సత్యప్రసాద్‌గారింట్లో మీకు ఏర్పాటు చేశాము. కిల్లి పద్మగారు వచ్చి ఇప్పుడు మిమ్మల్ని తీసుకువెళ్తారని, ఆయన చెబుతుండగానే, వాళ్లిద్దరూ కారుదిగి వచ్చారు. ఒకళ్లకొకళ్లం పరిచయం, చేసుకుని, కొంతసేపు మాట్లాడుకుని, వారి కారులో బయలుదేరాము. రేప్పొద్దున్న ఎన్ని గంటలకి కార్యక్రమం అని అడిగితే 9.00 గంllలకి కార్యక్రమం మొదలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా మిమ్మల్ని ఆత్మీయ అతిథిగా వేదిక మీదకి పిలుస్తాము. తెలుగు భాష గురించి క్లుప్తంగా మాట్లాడండి అని చిట్టెన్‌రాజుగారు చెప్పారు. కిల్లీగారిల్లు కెమ్స్‌ఫోర్డ్ అన్న ప్రదేశంలో కొంచెం సిటీకి దూరంగా వుండటంతో అక్కడకు చేరుకోవడానికి గంటన్నర సమయం పట్టింది. నాతో కిల్లీ సత్యప్రసాద్‌గారన్నారు. మిమ్మల్ని మా ఇంటికి ఎందుకు తీసుకెళ్తూన్నామంటే, వంగూరి చిట్టెన్‌రాజుగారు మరీ మరీ చెప్పారు మీ గురించి ఇండియా నుంచి వస్తున్న ఏకైక మహిళా మీరనీ, మీకు మంచి వసతి కల్పించి బాగా చూసుకో మరీ. అందుకే మా ఇంటికి తీసుకెళ్తున్నాను. అప్పటికి రాత్రి ఒంటి గంటయింది. నాకు ఏర్పాటు చేసిన గది రెండో అంతస్తులో వుంది. కిల్లీ దంపతులిద్దరూ నా లగేజ్‌ని పైకి

తీసుకొచ్చి పెట్టారు. పద్మ రూములో బాత్‌రూమ్‌లో స్నానానికి వేడినీళ్లు, టవల్ అన్నీ చూపించి, గదిలో మంచినీళ్లు పెట్టి, ఇంకా ఏమన్నా కావాలా? అని అడిగి మరీ వెళ్లారు. నేను పడిన శ్రమంతా, వారు నా మీద కనబరిచిన శ్రద్ధ, అభిమానంతో పటాపంచలయి, హాయిగా నిద్రపోయాను. తెల్లారి 5-00 గం॥లకి మెలకువ వచ్చింది. బ్రష్ చేసుకుని స్నానం చేద్దామని వెళ్లాను. బాత్‌రూమ్‌లో షవర్‌తోబాటు, పంపు కింద రాగి బకెట్, రాగి మగ్గు ఉన్నాయి. అమెరికాలో మనకి బకెట్ వుండదు. షవర్ కిందే స్నానం చేయాలి. మాలాంటి వాళ్లం ఎవరన్నా పెడితే వాడేసిన ప్లాస్టిక్ సీసాలాంటిది మగ్గులా ఉపయోగించుకోవడానికి పెడతారు. బకెట్‌కి కూడా అటువంటి ఏర్పాటే వుంటుంది. కానీ ఇక్కడ లండన్‌లో చక్కని బక్కెటు అందునా రాగి బకెట్టూ, మగ్గూ చూసి ముచ్చటేసింది. పొద్దున్న ప్రారంభ కార్యక్రమంలో తెలుగు గురించి మాట్లాడమన్నారు కదా! అందరూ అన్ని విషయాలు మాట్లాడతారు నేనేమన్న కొత్త విషయం చెప్పాలి అనుకుని ఆలోచిస్తున్నా. కవిసామ్రాట్, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణగారు తెలుగు గురించి చెప్పిన సంఘటనలు గుర్తుకొచ్చాయి. సరే అవి ప్రస్తావిస్తూ తెలుగు భాష గురించి మాట్లాడుదాము అని అనుకుంటూండగానే, కిల్లీగారి అర్ధాంగి పద్మ పైకి వచ్చి, టిఫిన్ తయారుగా వుంది కిందకి వచ్చేయండి అప్పుడే 7-30 అయింది. 8 గం॥లకు మనం బయలుదేరాలి అని పిలిచింది. గబగబా తయారయి కిందకి వచ్చేసరికి, వెండి కంచంలో దోసెలు వేసి, వెండి గ్లాసులో మంచినీళ్లు పెట్టి, తయారుగా వుంచింది నా కోసం. 10 క్లాసు చదువుతున్న వాళ్లబ్బాయి కోసం టిఫిన్, వంట రెడీ చేస్తోంది పద్మ. నేను దోసె తినే లోపల తను తయారయి వచ్చింది. నేను అక్కడ పంచవలసిన నేను రాసిన పుస్తకాలు, పుస్తకావిష్కరణ కోసం తెచ్చిన “రెక్కట్లో గీతామృతం” పుస్తకాలు, నేను చదవవలసిన కవిత్వం, సాయంత్రం కార్యక్రమానికి కావలసిన చీర, వగైరా వున్న కాబిన్‌బాగేజ్‌ని తనే కిందకి తీసుకువచ్చి కార్లో పెట్టింది. వాళ్లింటి దగ్గర్లోనే వున్న ఆనరరి ఫోటోగ్రాఫర్, ఆయన భార్య కూడా కార్లో మాతోబాటు కార్యక్రమం జరిగే “రాయల్ రేజన్సీ” కాన్ఫరెన్స్ హాలుకి వచ్చారు. వెళ్లగానే వచ్చినవారందరికీ కాఫీ టిఫిన్లు తయారుగా వున్నాయి. నేను యింటి దగ్గరే తిని వచ్చాను కాబట్టి నాకంత టిఫిన్ అవసరం లేదు. అందుకే వచ్చిన వారందరితో మాట్లాడుతూ, పరిచయం చేసుకుంటూ తిరిగాను. చిట్టెన్‌రాజుగారు ముందరే చెప్పిన విధంగా నా గురించిన పరిచయ పత్రాలు ‘యుక్తా’ వారికివ్వడం వారు అవి అందరికీ పంచడం జరిగింది. అలా నేను వేదికనెక్కకుండానే నా గురించి చిరు పరిచయం

జరిగింది. వేదిక మీదుండే, తనికెళ్ల భరణి, సుద్దాల అశోక్‌తేజ, సిరివెన్నెల, మండలి బుద్ధప్రసాద్, యార్లకట్ట లక్ష్మీప్రసాద్ తదితరులని పరిచయం చేయాల్సిన అవసరం లేదు కదా మరి?

కాఫీ ఫలహారాలయ్యాక సభ ప్రారంభమయింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, యుక్తా సంస్థల సంయుక్త నిర్వహణలో తొలి రోజు సమావేశం ఉదయం 10 గం॥లకి (సెప్టెంబరు 27, 2014) ఎంతో ఉత్సాహంగా ప్రారంభించబడింది. వంగూరి ఫౌండేషన్ స్థాపక అధ్యక్షులు, వంగూరి చిట్టెన్‌రాజుగారు కార్యక్రమ ముఖ్య అతిథి ఆం.ప్ర. ఉపముఖ్యమంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తిగారిని, ఆం.ప్ర. శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌గారిని, కేంద్ర సాహిత్య ఎకాడమీ బహుమతి గ్రహీత 'పద్మశ్రీ' యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌గారిని, సిరివెన్నెల సీతారామశాస్త్రి, తనికెళ్ల భరణి, సుద్దాల అశోక్‌తేజ, జొన్నవిత్తుల, అక్కిరాజు సుందరరామకృష్ణ, అవధాని శ్రీ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, ఫ్రెంచ్ దేశీయుడైన డేనియల్‌తోపాటు నన్ను (కేతవరపు రాజ్యశ్రీ) వేదికకు ఆహ్వానించారు.

జి. కళ్యాణి "మా తెలుగు తల్లికి" ప్రార్థనా గీతం శ్రావ్యంగా పాడి ముఖ్య అతిథి ప్రశంసలందుకుంది. తెలుగు తల్లిని స్మరిస్తూ ప్రారంభింపబడిన ఈ మహాసభలకి, ఇంగ్లండ్, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ దేశాల నుండి సుమారు 150 మంది తెలుగు సాహిత్యాభిలాషులూ, కవులు, రచయితలు పాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ కె.ఇ. కృష్ణమూర్తిగారు తమ ప్రసంగంలో, తెలుగు భాషను ప్రపంచ భాషగా తీర్చిదిద్దడానికి తమ వంతు సహకారాన్ని అందచేస్తామని ప్రకటించారు. మండలి బుద్ధప్రసాద్‌గారు ప్రారంభోపన్యాసం చేశారు. పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సిరివెన్నెల సీతారామశాస్త్రి, తనికెళ్ల భరణి, సుద్దాల అశోక్‌తేజ, జొన్నవిత్తుల, పాలపర్తి, అక్కిరాజు సుందరరామకృష్ణ, తెలుగు పద్యాలను ఆలపిస్తూ తెలుగు భాష ప్రాముఖ్యతను ఇనుమడింప చేస్తూ ప్రసంగించి సభను రక్తి కట్టించారు. ఫ్రెంచ్ దేశీయుడు డేనియల్ నేజర్స్ తెలుగులో దండకం చదివారు.

నేను ప్రసంగించాల్సి వచ్చేసరికి, ముందుగా నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకి నమస్సులు తెలియ చేసుకుంటూ తెలుగు సాహిత్యానికి ఆదికవి అయిన నన్నయ దగ్గర నుంచి తిక్కన, తిరుపతి వేంకటకవులు, విశ్వనాధ సత్యనారాయణగారి తెలుగు కవిత్వం

గురించి మాట్లాడి, తరువాత వాడుక భాషలోకి కవిత్వాన్ని తీసుకువచ్చిన గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తిపంతులు గారికి కృతజ్ఞతలు చెబుతూ, తరువాతి తరంలో "శ్రీశ్రీ" "అగ్గిపుల్ల" "సబ్బుబిళ్ల" కాదేదీ కవితకనర్హం అంటూ వర్ధమాన కవులను ప్రోత్సహించిన విధానం, వారి కవిత్వం గురించి ప్రసంగించాను. కవిత్వం ఇప్పుడు వాడుక భాషలోకి రాబట్టి, సామాన్యులు సైతం కవిత్వం రాయగలుగుతున్నారు. ఆశ్వాదించగలుగుతున్నారు. అప్పట్లో పద్యరూప కవిత్వం వుండేది ఇప్పుడే అదే నాలుగు పాదాలు, నానీలు, రెక్కలు, వ్యంజకాలు, ముక్తకాలుగా రూపాంతరం చెంది అనేకమంది కవిత్వం రాయగలుగుతున్నారని ప్రసంగించాను.

అలాగే తెలుగు భాషలో 56 అక్షరాలు వుండి అన్ని అక్షరాలు పలికే విధంగా ఉన్న ఏకైక భాష అనీ, కన్నడంలో 'ఫ' అక్షరం, బెంగాలీలో 'వ' ఇలా కొన్ని అక్షరాలు లేవు, పలకలేరు. పరిపుష్టి, కలిగిన భాష మన తెలుగు భాష అనీ, తెలుగువారిగా పుట్టడం మన అదృష్టమనీ చెప్పాను. తెలుగు భాషలో ప్రతీ దానికీ ఒక మాట వుంది. ఇంగ్లీషులో ఆంటీ అంకుల్ అని చాలా చుట్టరికాలకి ఒకటే పదం ఉంది. కానీ తెలుగులో అత్త, మామ, మేనత్త, మేనమామ, వియ్యంకులు, వియ్యపురాలు, ఇలా అన్నిటికీ విశదంగా పదాలున్నాయి. అందుకే తెలుగును పరిపుష్టమైన భాష అనీ, మాట్లాడుతుంటే వినసొంపుగా వుంటుందనీ, "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని కొనియాడబడుతోందని, ఈ భాషను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైన వుందని చెబుతూ ప్రసంగం ముగించాను. భరణిగారు, అక్కిరాజుగారు, బుద్ధప్రసాద్‌గారు బాగా మాట్లాడానని తెలుగు భాష గొప్పదనం గురించి చక్కగా వివరించానని అన్నారు. చాలా సంతోషమనిపించింది. తరువాత సినీనటులు సునీల్, రాజారవీంద్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రసంగించారు.

తరువాత ఈ మహాసభలని, ఇటీవలే నిర్యాణం చెందిన బాపుగారికి అంకితం ఇస్తూ రెండు నిముషాలు మౌనం పాటించాము. తరువాత వంగూరి చిట్టెన్ రాజుగారు, తనికెళ్ల భరణి, జొన్నవిత్తుల, బాపుగారితో తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ ప్రసంగించారు. ఈ మహాసభల సందర్భంగా వెలువరించిన సావనీర్‌ను బాపుగారికి అంకితమిచ్చారు.

తరువాత భోజన విరామం. చక్కటి ఆంధ్రా భోజనాన్ని ఏర్పాటు చేశారు. కావలసిన పదార్థాలను వేసుకుని కవులందరం పక్కపక్కన కూచున్ని మాట్లాడుకుంటూ భోజనం చేయడం ఈ విందు పసందుగా మారింది. ప్రోగ్రామ్‌కి వచ్చిన లేడీస్ అందరూ నా దగ్గరకొచ్చి పలకరిస్తూ, నాతోపాటు ఫోటోలు తీసుకున్నారు. కొంతమంది నా ఆటోగ్రాఫ్ తీసుకున్నారు. మీరు చాలా ధైర్యస్థులండీ, ఇండియా నుంచి వచ్చిన ఏకైక మహిళ మీరంటే, మిమ్మల్ని చూస్తుంటే మాకు గర్వంగా వుంది అంటూ తమ దగ్గర కాసేపు కూర్చోమని అడగడం, నాకు చాలా సంతోషం వేసింది.

భోజన విరామం తరువాత, పుస్తకావిష్కరణల కార్యక్రమం జరిగింది. తనికెళ్ల భరణిగారు రచించిన 'ప్యాసా', నేను రాసిన "రెక్కల్లో గీతామృతం", సుద్దాల అశోక్ తేజగారు కవితల ఆంగ్లానువాదం, వడ్డేపల్లి కృష్ణగారి గేయాల సి.డి., ఆం.ప్ర. శాసనమండలి అధ్యక్షులు శ్రీ ఎ. చక్రపాణిగారి కుమార్తె రేగుల నీరజ రచించిన "మై డాడ్" అనే పుస్తకాలు ఉపముఖ్యమంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి గారిచే ఆవిష్కరింపబడ్డాయి. తరువాత స్వీయ రచనా అంశం మొదలైంది. డా॥ వ్యాకరణం అచ్యుత రామారావు, దివాకర్ అడ్డాల మొదలైనవారు తమ కవితలను చదివి వినిపించారు.

మొదటి రోజు సమావేశం ముగిసింది. ఈ మొదటి రోజు సమావేశాన్ని, అమెరికా నుంచి వచ్చిన వంగూరి చిట్టెన్‌రాజు, లండన్ వాస్తవ్యులు డా॥ మాదిన రామకృష్ణ, డా॥ వెలగపూడి బాపూజీరావు, యలమంచి కృష్ణ వేదిక నిర్వహణ బాధ్యతను జనరంజకంగా సభరంజకంగా నిర్వహించారు. "యుక్త" సంస్థ అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి జయకుమార్ స్వాగత వచనాలు పలికారు. శ్రీ కిల్లీ సత్యప్రసాద్‌గారు వారి సతీమణి డా॥ పద్మ, నరేంద్ర మొదలైన వారు తెర వెనుక ఏంతో శ్రమకోర్చి జరిపిన ఈ సభ విజయవంతం కావడానికి కారకులని అందరూ ప్రసంశించారు.

రాత్రి రాయల్ రీజెన్సీలోనే డిన్నర్ కానిచ్చుకుని ఎవరి బసకు వాళ్లు చేరుకున్నాము. కిల్లీ పద్మ నేను రాత్రి కాసేపు కబుర్లు చెప్పుకున్నాము. పద్మ అక్కడ ఏర్పాట్లతో చాలా అలసిపోయి ఇంటికి వచ్చినా, ఇంటికి రాగానే వాళ్లబ్బాయిని పలకరించి, నన్ను చూపించి, ఆంటీకి నమస్కరించు పెద్ద పండితురాలావిడ అంటూండగానే, బాబు నా కాళ్లకి దండం పెట్టాడు. "ఏ దేశమేగినా, ఎందుకాలిడినా" అన్నట్టు లండన్‌లో సెటిల్ అయినా, కిల్లీ దంపతులు మన సాంప్రదాయాలన్నీ తూ.చా. తప్పకుండా పాటించే విధానం, నాకు చాలా ముచ్చటేసింది.

రెండో రోజు అంటే 28 సెప్టెంబరు కార్యక్రమానికి మళ్లీ 9 గంటలకి వెళ్లాలి కాన్ఫరెన్స్ హాలుకి. నేను నా స్నానాదికాలు ముగించుకుని కిందికి దిగి వచ్చేసరికి (నా గది 2వ అంతస్తులో వుంది) కిల్లీ ప్రసాద్‌గారు పూజ చేసుకుంటున్నారు. సుగంధభరితమైన అగర్‌బత్తి వాసనతో చాలా ప్రశాంతంగా అనిపించింది. ఆ వాతావరణం పక్క నుంచి సన్నగా విష్ణు సహస్రనామం క్యాసెట్‌లోంచి వినిపిస్తోంది. నేను కూడా దేవుడికి దండం పెట్టుకుని పక్కనే వున్న ఓపెన్‌కి చెన్‌లోకి అడుగుపెట్టాను. పద్మ అప్పుడే స్నానం చేసేసి, ఉప్మా పెసరట్టు టిఫిన్ నా కోసం తయారు చేసి పెట్టింది. వాళ్లబ్బాయి కోసం విడిగా రెండు మూడు రకాల టిఫిన్స్ చేసి (రాత్రి వరకు మళ్లీ రావడానికి కుదరదు కదా అని) టేబుల్ మీద అమర్చిపెట్టింది. నాకు టీ ఇచ్చి, నేను తాగేలోపల తయారవుతానని పైకి వెళ్లింది. 'టీ' తాగేసి నేను పైకి వెళ్లి తనకి నేను తెచ్చుకున్న చీరల చూపించి ఇవాళ ఏది వేసుకోమంటారు? అని అడిగాను. ఇవాళ ప్రొద్దున్నే మీ కవితాపఠనం వుంటుంది. మీరు సెలబ్రిటీ కదా అంటూ చీర సెలెక్ట్ చేసి 'మీ జుట్టు ఇలా చిన్న క్లిప్ పెట్టుకుని వదులుగా వదిలేయండి బావుంటుంది' అంటూ నా హైర్‌స్టైల్‌ని సెట్ చేసింది. నిజంగా నా సొంత చెల్లెల్లా నా వెనకే వుంటూ నా బాగోగులన్నీ చూసింది పద్మ. ఏదో పరాయి వాళ్లింట్లో ఉంటున్నట్టు అనిపించలేదు నాకు. చాలా ఆత్మీయత ఏర్పడింది వారితో.

కార్యక్రమానికి బయలుదేరే ముందు, వాళ్ల ఇంటి ముందు పద్మకి నాకూ ఫోటో తీశారు కిల్లీ ప్రసాద్‌గారు. గంట ప్రయాణం తరువాత రాయల్ రీజెన్సీకి చేరుకున్నాము. అక్కడ అల్పాహారాల అనంతరం, రెండవ రోజు సభా కార్యక్రమం మొదలయింది.

ఒకరిద్దరు లండన్ వాసులు మొదట డా॥ జొన్నలగడ్డ మూర్తిగారు తమ కవితాగానం చేశారు. తరువాత నా పేరు పిలిచారు. స్వీయ కవితాగానం చేయమని నేను మొదట నా గురించి పరిచయం చేసుకుంటూ, నేను ఇప్పుడు వచ్చే కవితా ప్రక్రియలన్నింటిలో దాదాపుగా కవిత్వం రాసి పుస్తకాలు వెలువరించాను. అలాగే ఆధ్యాత్మిక రచనలు సాగిస్తూ ఇప్పటికి ఆధ్యాత్మికంలో 3 పుస్తకాలు, ప్రక్రియలన్నీ కలిపి 15 పుస్తకాలు, సంకలన ప్రచురణలు 5 పుస్తకాలు, 3 సాహితీ పత్రికలకు సలహాదారుగా వుండి, ఆంధ్రప్రభలో, సాహితీ కిరణంలో ఆధ్యాత్మిక వ్యాసాలు, కాలమ్స్ నిర్వహిస్తున్నాను. ఇవన్నీ కూడా మా తల్లిదండ్రులైన కీ.శే. మహాకాళి వెంకటరావు, కీ.శే. ప్రభావతిగార్ల ద్వారా నాకు సంక్రమించిన సాహితీ సంపద అంటూ ఇలా సంక్షిప్తంగా చెప్పి మాతృమూర్తి

గురించి మొదటి కవిత చదివాను. తరువాత "బాల్యమా నీ వెంత మధురం", "చకోర పక్షులు", "ఎక్కడో వున్నాననుకున్నా" అనే వేంకటేశ్వరుని మీద భావయుక్త కవిత ఇంకా రెండు మూడు కవితలు చదివాను. సిరివెన్నెల, సుద్దాల అశోక్‌తేజ, భరణిగార్ల ముందు నా కవితాగానం చేయడం, నా జీవితంలో మర్చిపోలేని రోజు. సభికుల చప్పట్లతో నా కవితా గానం ముగిసింది. నేను చదువుతున్నప్పుడు అశోక్ తేజాగారు చప్పట్లు కొట్టడం నాకు చాలా సంతోషం వేసింది. వేదిక దిగి వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తిగారు, మండలి బుద్ధప్రసాద్‌గారు, యుక్త అధ్యక్షులు గుంటుపల్లి జయకుమార్‌గారు నేను చదివిన "బాల్యం" కవితతో, వాళ్లందరికీ వారి బాల్యం గుర్తుకొచ్చిందనీ, ఆనాటి చిలిపి చేష్టలని గుర్తుకు వచ్చిన మీ కవిత్వం చాలా బాగుందని చెప్పారు. కె.ఇ. కృష్ణమూర్తిగారు అమ్మా మీ "రెక్కల్లో గీతామృతం" పుస్తకం రాత్రి చదివాను. భగవద్గీత ఇలా ఆసాంతం ఎప్పుడూ చదవలేదు. అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో, ఒక్క గుక్కలో చదివించే విధంగా చాలా బాగా రాశావు. అంటూ మెచ్చుకోవడంతో నా జీవితం ధన్యమయిందనిపించింది. తరువాత సిరివెన్నెల, జొన్నవిత్తుల, అశోక్ తేజగారు వారి కవితా గానంతో సభికులను ముగ్ధుల్ని చేశారు.

తనికెళ్ల భరణిగారు, శ్రీశ్రీ, దేవులపల్లి, భానుమతి, రేలంగి, సూర్యకాంతం, బాపూ, బాపూజీ మొదలైనా అనేక లబ్ధప్రతిష్టులైన వారి మీద కవితలను వినిపించి సభ మెప్పుదల పొందారు. అక్కిరాజు సుందరరామకృష్ణగారు శ్రావ్యయుక్తమైన తమ పద్యపఠనం గావించి సభికుల కరతాళ ధ్వనులనందుకున్నారు.

తరువాత 'పద్మశ్రీ' కొలకలూరి ఇనాక్ గారి కుమార్తె "మధుజ్యోతి", తన తండ్రిగారి జీవిత చరిత్రను 'నాన్న' అని రాసిన పుస్తకాన్ని (ఇనాక్‌గారి జీవిత పుస్తకాన్ని) ఉపముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇనాక్‌గారు తన స్పందన తెలియచేస్తూ, తాను రాసిన చిరు కవితలు చదివి వినిపించారు.

భోజన విరామానంతరం, ఈ మహాసభలకి పరాకాష్టగా, యావత్ ఐరోపా ఖండంలోనే మొట్టమొదటిసారిగా శ్రీ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌గారు సంస్కృత పదాలు ఎక్కడా వాడకుండా, అచ్చ తెనుగు పదాలతో అష్టావధానాన్ని, ధారణతో సహా ఒక గంటా పదిహేను నిమిషాలలో ముగించి చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమానికి కవి జొన్నవిత్తుల సంచాలకుడిగా వ్యవహరించారు. అవధానంలో నేను (రాజ్యశ్రీ) దత్తపది,

శ్రీరంగస్వామి (సమస్య) మాదిన రామకృష్ణ (చిత్రాక్షరి) డేనియల్ నేజర్స్ (వర్ణన) వడ్డేపల్లి కృష్ణ (నిషిద్ధాక్షరి) అక్కిరాజు సుందరరామకృష్ణ (పురాణ పఠనం) "అమెరికా ఆస్థాన అప్రస్తుత ప్రసంగి"గా పేరొందిన వంగూరి చిట్టెన్ రాజు అప్రస్తుత ప్రసంగిగా చమత్కారమైన ప్రశ్నలతో పృచ్ఛకులుగా వ్యవహరించి, అష్టావధానాన్ని ఆద్యంతం రక్తి కట్టించారు.

సభికుల హర్షధ్వానాల మధ్య అష్టావధాన కార్యక్రమం ముగిసిన వెంటనే, ఉపముఖ్యమంత్రిగారి నాయకత్వంలో అవధాని పాలపర్తి గారికీ, పృచ్ఛకులకీ సత్కార కార్యక్రమం జరిగింది. అందరం కలిసి ఒక గ్రూప్ ఫోటో తీసుకున్నాము.

కార్యక్రమానికి ముగింపుగా, జొన్నవిత్తుల 'నా తెలుగు' అంటూ మూడు ప్రాంతాల గురించి చక్కని కవితాగానం చేశారు.

ఈ సభ ప్రారంభంలో కళ్యాణిగారు శ్రావ్యంగా "జయ జయజయ ప్రియభారత" దేశభక్తి గీతాన్ని ఆలపించారు. ఈ సభకు ఈ రోజు కూడా సాహిత్యాభిలాషులు, కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ మహాసభలో **"భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఉండే భారతదేశం** ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగి **తెలుగువారు** విడిపోయిన నేపథ్యంలో, హిందీ భాష **అభివృద్ధి** నమూనాలో, తెలుగు భాష, సాహిత్యాల **అభివృద్ధి** బాధ్యతలు, కేంద్ర ప్రభుత్వమే చేపట్టి, **"కేంద్రీయ తెలుగు సంస్థ"ని** ఏర్పాటు చేయాలి. అనే తీర్మానాన్ని వంగూరి చిట్టెన్ రాజుగారు ప్రవేశపెట్టగా, ఆ తీర్మానాన్ని నాలుగవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే వంగూరి చిట్టెన్ రాజుగారు ప్రతిపాదించిన "యూనివర్సిటీ ఆఫ్ లండన్"లో "తెలుగు పీఠం" ఆవశ్యకతను గుర్తిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఉపముఖ్యమంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, శాసనసభా ఉపాధ్యక్షులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ ప్రకటించారు.

ఈ రెండవ రోజు సమావేశాన్ని కూడా డా॥ మాదిన రామకృష్ణగారు సందర్భానికి తగినట్టు తన స్వీయ కవితలను వినిపిస్తూ, సమర్థవంతంగా నిర్వహించారు. ఈ రెండు రోజుల సమావేశాలను అధ్యక్షులు గుంటపల్లి జయకుమార్ పర్యవేక్షించారు. కిల్లీ సత్యప్రసాద్, వెంకటపద్మ దంపతులు, అన్నిటా వారే అయి, నిర్వహణ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారు. అందరి ప్రశంశలు పొందారు. ఇతర కార్యవర్గ సభ్యులు, శ్రవణ లట్టుపల్లి,

నరేంద్ర మున్నలూరి, ప్రమోద్ పెండ్యాల, రాజశేఖర్ కుర్బా, అమర్‌నాథ్ చింతపల్లి, ప్రసాద్ మద్దసాని, ఉదయ్‌కిరణ్ బోయపల్లి, ఉదయ్ ఆరేటి, కృష్ణ యలమంచిలి, సుధీర్ కొండూరు, బలరామ్ ప్రసాద్ తదితరులు ఎంతో శ్రమకోర్చి ఈ మహాసభలు విజయవంతం చెయ్యడంలో కృతకృత్యులయ్యారు.

వీరందరి సహకారంతో 27-9-2014 ఉదయం 10 గం॥లకు ప్రారంభించబడిన నాల్గవ ప్రపంచ సాహితీ సదస్సు రెండవ రోజు 28-9-2014 సాయంత్రం 5 గంటల వరకూ దిగ్విజయంగా జరిగి లండన్ సాహితీ ప్రియుల హృదయాలలో సాహిత్యామృత జల్లులు కురిపించి, ఆనంద సాగరంలో ముంచిందని, యు.కె.లో వివిధ ప్రదేశాలలో వుంటున్న తెలుగు వారంతా, యాంత్రిక జీవనానికి భిన్నంగా ఒక చోట చేరి, ప్రముఖ సాహితీవేత్తలను కలిసి, వారి కవిత్వాన్ని ఆశ్వాదించి తరించామని, శ్రమకోర్చి, అమెరికా హ్యూస్టన్ నగరం నుంచి ఇక్కడకు వచ్చి “యుక్తా” సంస్థతో చేతులు కలిపి చక్కని సాహితీ విందునంద చేసిన వంగూరి చిట్టెన్ రాజుగారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి ఆనందాన్ని వ్యక్తీకరించారు.

సభకు విచ్చేసిన మహిళలందరూ నా దగ్గరకు వచ్చి అభినందనలు తెలుపుతూ వీడ్కోలు తీసుకున్నారు. మొదట కొంచెం బిడియంగా వచ్చిన నాకు ఈ సభలో అన్ని కార్యక్రమాలలో, రెండు రోజులూ అవకాశం ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇందుకు కారకులైన వంగూరి చిట్టెన్ రాజుగారికి, నన్ను ఇక్కడకు ప్రోత్సహించి పంపిన వంశీ రామరాజు గారికి మనసావాచా కృతజ్ఞురాలిని.

ఈ కార్యక్రమంలో 3వ రోజు సైట్ సీయింగ్ అని చెప్పారు. మాకందరికీ లండన్ నగర దర్శనం.

రెండో రోజు సాయంత్రం కార్యక్రమం అయిన తరువాత కొంత వ్యవధి ఇచ్చారు. రాత్రికి అందరికీ హోటల్‌లో డిన్నర్ వుంది. అయితే కిల్లి ప్రసాద్‌గారు పనిమీద బయటికి వెళ్లారు. పద్మగారు నన్నడిగారు మనం రాత్రి వరకు వుండి డిన్నర్ చేద్దామా? లేకపోతే హాయిగా మా ఇంటికెళ్లి కబుర్లు చెప్పుకుంటూ భోంచేద్దామా అని... అప్పటికి బాగా అలసిపోయి కొంచెం రిఫ్రెష్ అవుదామనిపించింది. వాళ్లిల్లు సిటీకీ చాలా దూరం కాబట్టి వెళ్లి మళ్లీ రావడం కుదరని పని. అందుకే ఇంటికే వెళ్దామని అన్నాను. పద్మ డ్రైవింగ్

చేసింది. ఇంటికెళ్లేసరికి రాత్రి 8 గంటలయింది. ఇంటికి వెళ్తూనే పద్మ నడుందోపి బెండకాయ వేపుడు, గుత్తొంకాయ కూర, ములక్కడల కూర, రసంతో చక్కని భోజనం తయారు చేసింది. అప్పటికి కిల్లీ ప్రసాద్‌గారు వచ్చారు. ముగ్గురం కలిసి సాహితీ సదస్సు విశేషాలు, అక్కడ కూడా మొదలైన ఆంధ్ర తెలంగాణ విభేదాలు, లండన్‌లో చూడవలసిన విశేషాలు ఇలా అనేక విషయాల గురించి మాట్లాడుకుంటూ భోజనం ముగించాము. తరువాత చాలా సేపు పద్మ డాక్టర్‌గా తన దగ్గరికొచ్చే పేషెంట్స్ గురించి, మనస్తత్వాల గురించి చెప్పింది. రాత్రి 12 గం॥ల దాకా కబుర్లు చెప్పుకుని పడుకున్నాము.

ప్రొద్దున్నే మళ్లీ టిఫిన్ కాఫీలయిన తరువాత పద్మ తన క్లినిక్ వెళ్లిపోయింది. కిల్లీ ప్రసాద్‌గారు నేను కారులో బయలుదేరాము.

29 సెప్టెంబరు రోజున కిల్లీ సత్యప్రసాద్‌గారు మా అందరికీ బ్రిటన్ పార్లమెంట్ చూపించే కార్యక్రమం పెట్టారు. అందరం చాలా ఉత్సాహంగా వున్నాము. పదిన్నరకి పార్లమెంటుకి చేరుకున్నాము. మమ్మల్నందరినీ ప్రత్యేకంగా లోపలికి తీసుకెళ్లారు. అక్కడ పార్లమెంటేరియన్ లుంబాగారి కార్యాలయ గదికి తీసుకెళ్లారు. అది రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లా వుంది. మా టీమ్‌ని శ్రీ మండలి బుద్ధప్రసాద్‌గారు లీడ్ చేశారు. పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌గారు ఒక పక్క, బుద్ధ ప్రసాద్‌గారు ఒక పక్క కూర్చుని, లుంబా గారికి కవులందరినీ పరిచయం చేశారు. మొదటగా బుద్ధప్రసాద్‌గారు తెలుగులో ప్రసంగించారు. దానిని ఇంగ్లీషులోకి తర్జుమా చేస్తూ, లక్ష్మీప్రసాద్‌గారు లుంబాగారికి వివరించారు.

తరువాత సిరివెన్నెలగారు ఇంగ్లీషులో ప్రసంగిస్తూ సి.పి. బ్రౌన్ గారి వల్ల తెలుగు సాహిత్యానికి ఎంతో మేలు కలిగిందన్నారు. జొన్నవిత్తుల లుంబాగారిని సాహితీ సభలను సమన్వయం చేస్తూ ఒక పద్యం, శ్యామలానంద ప్రసాద్‌గారు ఒక పద్యం, అక్కిరాజు సుందరరామకృష్ణగారు, రాయబారంలో పద్యాభినయం తక్కినవారంతా వారివారి పరిచయాలతో చాలా ఆత్మీయంగా నడిచింది సమావేశం. లుంబాగారు హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి, మమ్మల్నందరినీ తీసుకెళ్లి చూపించారు. అత్యద్భుతమైన వారి పార్లమెంటు, చూసి అందరం, మాకు దక్కిన ఈ అవకాశానికి చాలా ఆనందపడ్డాము.

హౌస్ ఆఫ్ కామన్స్ సభ్యుడు డాన్ బైల్స్ కూడా లుంబాగారి ఆఫీసు ఛేంబర్స్‌కి,

ఆయన భార్యను, వారి ఇద్దరు కూతుళ్ళనూ, అత్తగారిని తీసుకువచ్చారు. మా అందరితో కరచాలనం చేశారు. అతని భార్య వేరెవరో కాదు మన వరంగల్ అమ్మాయిని వివాహం చేసుకున్నారు డాన్ బైల్స్. అప్పుడు మేమందరం వరంగల్ అమ్మాయితో కాసేపు మాట్లాడి, మీరు మా వరంగల్ అమ్మాయిని వివాహం చేసుకున్నారు. కాబట్టి మీరు మాకు అల్లుడు అవుతారు "యు ఆర్ అవర్ సన్ ఇన్‌లా" అంటూ అందరం కరచాలనం చేశాము. తరువాత లుంబా అందరినీ శాలువాతో సత్కరించారు. నా దగ్గరకొచ్చేసరికి డాన్ బైల్స్ నాకు శాలువా కప్పి సత్కరించారు. డాన్ బైల్స్ తన కూతుళ్లను ఒడిలోనే కూర్చోబెట్టుకుని వారి అల్లరి సహిస్తూ, వాళ్లని బుజ్జగిస్తూనే మాతో మాట్లాడటం, వాళ్ల అత్తగారిని, భార్యను మా అందరికీ పరిచయం చేయడం చూసిన నాకు, మనం ఇక్కడ ఇండియాలో ఏదో కుటుంబ వ్యవస్థను భుజాల మీద మోస్తున్నట్టు అమెరికన్స్, యూరప్ దేశాల వాళ్లకి ప్రేమాభిమానాలు కుటుంబ వ్యవస్థ పట్ల గౌరవం లేదని అనుకుంటాము. కాని వాళ్లని దగ్గరగా పరిశీలిస్తే, కుటుంబం వ్యవస్థపట్ల భార్య పిల్లల పట్ల వారికున్న నిబద్ధత, నిజంగా మనకు లేవనే అనిపించింది.

అలా కవులందరం పార్లమెంటులో సత్కారం పొందడానికి కారకులైన కిల్లి ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు చెప్పి అందరం బయటకు వచ్చాము. అక్కడ నుంచి లంచ్‌కి హోటల్‌కి వెళ్లాలి. అయితే లండన్ చూడడానికి ఇంక ఎక్కువ టైమ్ ఉండదు. అందుకని లండన్‌లోనే వున్న మా రెండో బావగారి కజిన్ సిస్టర్‌తో ముందరే వేసుకున్న ప్రణాళిక ప్రకారం, తను రెండు గంటలకల్లా పార్లమెంటు దగ్గరకొచ్చింది. తన పేరు శారద. తనకి లండన్‌లో ప్రతి గల్లీ తెలుసు. అందుకే నన్ను లంచ్ కోసం టైమ్ వేస్ట్ చేయదు. హోటల్‌కెళ్తే కనీసం 2 గంటలన్నా పడుతుంది. ఆ సమయాన్ని వాడుకునే విధంగా దాని బదులు ఒక బాక్స్‌లో నాకు పప్పు పెరగన్నం కలిపి తీసుకువచ్చింది. ఆ టైమ్‌ని లండన్ విశేషాలు చూడడానికి ఉపయోగిస్తే మంచిదికదా, 30వ తారీఖు మళ్లీ వెళ్లి పోతున్నారు కాబట్టి ఈ రోజున్నరలో చాలా మటుకు మీకు చూపిస్తాను అంటూ, ఈ హోటల్ లంచ్ ప్రోగ్రామ్ కాన్సిల్ చేసి, నాకు బాక్స్ పట్టుకొచ్చింది. పార్లమెంటు ఎదురుగా వున్న పార్క్‌లో కూర్చొని హాయిగా లంచ్ చేసాను. నేను మామూలుగా చెప్పులు వేసుకుని వెళ్లాను. ఎందుకంటే, మా అబ్బాయి ఫణీంద్ర నెట్‌లో లండన్‌లో వాతావరణం చూసి, అక్కడ మరీ అంత చలిగా లేదు. మామూలుగా ఇక్కడున్నట్టుగానే వెళ్లచ్చు, ఒక స్వెట్టర్ మటుకు

తీసుకెళ్లు అని చెప్పాడు. అందుకే నేను మామూలుగా చెప్పులతోనే వెళ్లాను. నేను వీటితోనే ఎక్కువగా నడవగలుగుతాను. నాకు వీలుగా వుంటుంది అంటే శారద కాదు, చాలా దూరం నడవాలి, బూట్లు వుంటేనే వీలు అంటూ (నా సైజు తన సైజు ఒకటేనని ముందర రోజే ఫోన్ చేసి కనుక్కుంది). బ్యాగ్‌లోంచి సాక్స్, బూట్లు తీసి తొడిగింది. ఇద్దరం కలిసి నడక ప్రారంభించాము. ఎందుకంటే చూడవలసిన ప్రదేశాలన్నీ వంద గజాల దూరంలో ఉంటాయి కాబట్టి, టాక్సీ చేసుకుంటే విశదంగా చూడడానికి కుదరదని చెప్పింది. అలా నడుస్తూ బిగ్ బెన్, థేమ్స్ నది, వెస్ట్ మినిస్టరు బే, పార్లమెంట్ స్క్వేర్, స్కాట్‌లాండ్ యార్డు (సిఐడి హెడ్ క్వార్టర్స్) 10 డౌనింగ్ స్ట్రీట్ (బ్రిటన్ ప్రైమ్ మినిష్టరు బంగళా) రాణిగారి హౌస్ ఆఫ్ గార్డ్స్, ట్రఫల్‌గర్ స్క్వేర్, (నెలసన్ మెమోరియల్) సెంట్ జేమ్స్ పార్క్, బకింగ్ హామ్ పాలస్, గ్రీన్ పార్క్ స్ట్రీట్, పికడిల్లీ సరకస్ (సర్కస్ అంటే మనం అనుకునే సర్కస్ కాదు, మనం ఇక్కడ చౌరస్తా అన్నట్టుగా, అక్కడ చాలా దార్లు కలిసిన కూడలిని సర్కస్ అంటారు), రీజెంట్ స్ట్రీట్, ఆక్స్‌ఫర్డ్ సర్కస్ దాన్నే ట్యూబ్ స్ట్రీట్ అంటారు. ఇలా కంటిన్యూస్‌గా నడిచి వెళుతూ చూశాను. రీజెంట్ స్ట్రీట్‌లో ఆగి ఒక రెస్టారెంట్‌లో స్నాక్స్, గ్రీన్ టీ తీసుకుని కొంచెం రిఫ్రెష్ అయి మళ్లీ బయలుదేరాము. తరువాత టవర్‌హిల్ దగ్గర నడుస్తుంటే, రోడ్డు పక్కన చక్కని ఆకుపచ్చని గడ్డి తివాచీలాగా పరుచుకుని వుంది. దానికి ఆనుకుని ఎర్రని పాపీప్లాంట్స్ చూడటానికి నీళ్లలో తేలుతున్నట్టు వుంటాయి. చాలా అందంగా చూపరులను నిలబెట్టేలా వుంది. దాని తరువాత టవర్ బ్రిడ్జి చూశాము. నిజానికి థేమ్స్ నది మీద దాదాపు పదిపైనే బ్రిడ్జిలున్నాయి. అందులో మనము బాగా విన్నవి లండన్ బ్రిడ్జి, టవర్ బ్రిడ్జి, ఆ రెండింటినీ చూడటం వాటి మీద నడుచుకుంటూ వెళ్లడం భలే థ్రిల్లింగ్‌గా అనిపించింది.

చిన్నప్పుడు జెనరల్ నాలెడ్జ్ పుస్తకాల్లో 10 డేనింగ్ స్ట్రీట్, లండన్ బ్రిడ్జి, బకింగ్ హామ్ పాలస్, స్కాట్‌లాండ్ యార్డ్ వీటి గురించి చదివాము. అవి ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తుంటే చాలా సంతోషమేసింది.

ఇవన్నీ చూసుకుంటూ వచ్చి ఆఖరుగా "లండన్ ఐ" దగ్గరకు వచ్చాము. అది చాలా పెద్ద "జెయింట్ వీల్"లా వుంది. అప్పటికే ఈ ప్రదేశాలన్నీ చూసి అలిసిపోయిన నాకు, "లండన్ ఐ" చూసి వెళ్దామనిపించింది. అదే మాట శారదతో అన్నాను. తను ఇది స్పీడ్‌గా తిరగదు. చాలా నెమ్మదిగా తిరుగుతుంది. ఒక గ్లాస్ గదిలా వుంటుంది.

దాని మధ్యలో ఒక బెంచీ కూడా వుంటుంది కావాలంటే కూర్చోవచ్చు అని చెప్పి నన్ను ప్రోత్సహించి పంపింది (తను చాలాసార్లు ఎక్కిందిట) నా పరిస్థితి ఎలా వుందంటే, చివరికి నా హ్యాండ్‌బాగ్ మోసేంత శక్తిలేదు. అందుకే ఆ బ్యాగ్ శారదకిచ్చి "లండన్ ఐ"లో ఎక్కాను. అయితే కెమెరా తను తీసుకెళ్లమంటుంటే కూడా పెద్దగా ఆసక్తి చూపలేదు నేను తీరా లోపలికి వెళ్లిన తరువాత చాలా హాయిగా వుంది. ఒక్కొక్క గ్లాస్ గదిలో పది మంది దాకా ఎక్కారు. అది చాలా నిదానంగా తిరుగుతూ వుంటే నాలుగు పక్కలా లండన్ అందాలు కనువిందు చేశాయి. లైట్ల కాంతిలో లండన్ నగరం అద్భుతంగా కాంతులీనుతూ కనువిందు చేసింది. ఒక అరగంట సేపు అలా తిప్పి మళ్లీ కిందికి దించింది. రాగానే శారదకి కృతజ్ఞతలు చెప్పాను. తను గట్టిగా పట్టు పట్టి ఉండకపోతే, నేను నిజంగానే "లండన్ ఐ" మిస్ చేసేదాన్ని. సరే దిగిన తరువాత నా లగేజి గురించి ఆలోచించాము. కిల్లి ప్రసాద్‌గారు నా లగేజీని, తెలిసిన ఒక షాప్‌లో పెట్టి మాకు ఫోన్ చేశారు. ఎందుకంటే అప్పటికే రాత్రి 9-30 అయింది. శారద నేను ఆ షాప్‌కెళ్లి లగేజ్ తీసుకుని బస్ ఎక్కి ఐసిల్‌వర్త్‌లో వున్న వాళ్లింటికి వెళ్లాము. నిజానికి ఇక్కడ మనం లగేజిని బస్‌లో కెక్కించాలంటే చాలా అవస్థ పడతాం. అక్కడ బస్ ఫుట్‌రెస్ట్, ఫుట్‌పాత్‌కి సమానంగా వుంటుంది. కాబట్టి మనం ఎత్తి పెట్టాల్సిన అవసరం వుండదు. అందుకని లగేజి ఎంత వున్నా శ్రమ వుండదు. మేము ఇంటికెళ్లేసరికి రాత్రి పది అయింది. వెళ్లగానే శారదా వాళ్లాయన మా కోసం భోజనం రెడీ చేశారు. స్నానం చేసి ఇద్దరం భోజనం చేశాము.

మర్నాడు ఉదయం 10.30 కల్లా ఇద్దరం భోజనాలు చేసేసి మళ్లీ లండన్‌లోని ఇతర విశేషాలు వీక్షించడానికి బయలుదేరాము. డబల్ డక్కర్ బస్‌లో పైకి ఎక్కి కూచుని లండన్ నలుమూలలా వున్న ప్రదేశాలు హామర్ స్మిత్, కెంజింగ్‌టన్ ఒలింపియా, కెంజింగ్‌టన్ హై స్ట్రీట్, ఆల్బర్ట్ మెమోరియల్, విక్టోరియా ఆల్‌బర్ట్ హాల్, హైడ్ పార్కు, వెల్లింగ్‌టన్ స్టాచ్యూ, మార్బుల్ ఆర్చ్, ఆక్స్‌ఫర్ట్ స్ట్రీట్, ఆక్స్‌ఫర్ సరకస్, కింగ్ క్రాస్, లండన్ యూనివర్సిటీ, నాటింగ్ హిల్, బెల్సియా, కెన్సింగ్‌టన్ గార్డెన్, మే ఫెయిర్, క్యూ, రిచ్‌మండ్ మొదలైనవన్నీ చూశాము.

రిచ్‌మండ్‌లో రెస్టారెంట్‌కెళ్లి వెజ్ శాండ్ విచ్ కాఫీ తీసుకుని బయలుదేరుతుంటే, ఏదన్నా షాపింగ్ చేద్దామని అన్నాను. ఎందుకు? ఇక్కడ లండన్‌లో మన ఇండియన్స్

సాధారణంగా షాపింగ్ చేయరు. అమెరికాలో అయితే కొంచెం చవుక. డాలరు కంటే ఫౌండ్ చాలా ఖరీదు కదా? షాపింగ్ వద్దు అనవసరంగా డబ్బులు వేస్ట్, అంది శారద.

లండన్ నుంచి వచ్చావంటే మా వాళ్లకి ఏదన్నా గిఫ్ట్ తీసుకెళ్లాలి, ఏదైనా షాప్‌కి వెళ్దామన్నాను. సరే నా పోరు భరించలేక ఒక షాప్‌కి తీసుకెళ్లింది. అన్నీ ఇక్కడ మనకి దొరకేవే వున్నాయి. చివరికీ, ఇంటి ముందర వేళ్ళాడదీసే బాస్కెట్ లైట్, వుమెన్స్ టీ పాకెట్లు, ఏవో కొనాలి కదా అన్నట్టు కొని బైటపడ్డాము.

ఇంటికెళ్లేసరికి సాయంత్రం 5 గం॥లు అయింది. కొంచెం ఫ్రెష్ అయి, విమాశ్రయానికి వెళ్లడానికి క్యాబ్ బుక్ చేసుకుని, లగేజ్ వెయిట్ చెక్ చేసుకుని బయలుదేరాము. అలా నాలుగు రోజుల్లో ఒక్క రోజు కూడా సమయం వృధా కాకుండా, నాలుగవ ప్రపంచ సాహితీ సదస్సు, లండన్ నగరవీక్షణం పూర్తి చేసుకుని, హైదరాబాదు చేరుకున్నాను. చివరి రెండు రోజులు, 29, 30 తేదీలలో లండన్ నగరాన్ని తిప్పి చూపించిన శారద కృతజ్ఞతలు.

ఈ లండన్ సాహితీ సదస్సుకు ఆహ్వానించి ప్రోత్సాహపరిచిన వంగూరి చిట్టెన్ రాజుగారికి, దీనికి మూలకర్త అయిన వంశీరామరాజు, తెన్నేటి సుధగార్లకి, లండన్‌లో నాకు చక్కని వసతి సౌకర్యాలు కల్పించిన కిల్లి సత్యప్రసాద్‌గారికి, రెండు రోజుల పరిచయంలోనే వందేళ్ల స్నేహాన్ని పంచిన డా॥ కిల్లీ పద్మకి, కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన మాదిన రామకృష్ణగారికి, యుక్త అధ్యక్షులు గుంటుపల్లి జయకుమార్ గారికి, ఇతర కార్యవర్గ సభ్యులందరికీ నా కృతజ్ఞతాభి వందనాలు.

నేను కలలో కూడా వూహించని బ్రిటిష్ పార్లమెంటుని చూపించడమే కాకుండా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యులు లార్డ్‌లుంబా గారితో మాకు శాలువా కప్పించి సత్కరింప చేయడం, హౌస్ ఆఫ్ లార్డ్స్, హౌస్ ఆఫ్ కామన్స్ సందర్శనం, ఏర్పాటు చేసిన కిల్లి సత్యప్రసాద్‌గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఈ 4వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో జరిగిన కార్యక్రమాలన్నింటిలో, ప్రారంభోత్సవ సమావేశంలో వక్తగా స్వీయ పుస్తకావిష్కరణ, స్వీయ కవితా పఠనం, అష్టావధనంలో పృచ్ఛకురాలిగా నాకు సముచిత స్థానం కల్పించి, సత్కరించిన వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకులు, వంగూరి చిట్టెన్ రాజుగారికి కృతజ్ఞతాభి వందనాలు.